THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టుబాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

320634

శ్రీమద్భగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెలరు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 236 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 29-11-1951 వెల 1 అణా. హోల్ 0-1-2.

"దేశాభ్యుదయానికి అవశ్యకమైన సుస్థిర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఒక్కటే ఏర్పరచగలదు"

ఐలండ్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగసభ సందర్భంలో వేదికమీద ఆసీనులైయున్న కాంగ్రెసు అభ్యర్థులకి ఏర్పాటు అందిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీ.

కాంగ్రెసుకు విజయం చేకూర్చవలసిన అవసరం వివరిస్తూ నెహ్రూ ఉద్ఘాటన

చెన్నపట్నం, నవంబరు 28: "దేశం అభివృద్ధి చెందాలంటే, అభ్యుదయ పథాన పురోగమించాలంటే సుస్థిరమైన ప్రభుత్వం అత్యంతావశ్యకం. అట్టి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఒక్కటే ఏర్పాటు చేయగలదు. అనేకపార్టీలు కలిసి ఏర్పాటు చేయగల ప్రభుత్వానికి సుస్థిరత అనేది ఉండదు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసుకే విజయాన్ని చేకూర్చడం భారతీయ పౌరులందరి విధ్యుక్తధర్మం" అని కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ నిన్న సాయంత్రం ఐలెండ్ గ్రౌండ్స్‌లో సమావేశమైన దాదాపు నాలుగులక్షల ప్రజానీకానికి ఉద్బోధించారు.

కాంగ్రెసును దూషించడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్ష పార్టీలకు వేటికీ ఒక నిర్దుష్ట కార్యక్రమం అంటూ లేదనీ బాధ్యతను స్వీకరించే అవకాశం లేదని తెలిసినప్పుడు ఆకర్షవంతమైన వాగ్దానాలను ఎన్నింటినైనా చేయవచ్చుననీ పండిట్ నెహ్రూ ఇతరపార్టీల ప్రచారాన్ని విమర్శిస్తూ అన్నారు.

"కాంగ్రెస్ బాధ్యతగలసంస్థ. కనుక ఏ మాటఅన్నా, ఏ వాగ్దానం చేసినా వాటిని నిలబెట్టుకోడానికి, వాటిని పాలించడానికి కృషిచేస్తుంది. కనుక ఇతరపార్టీల మాదిరిగా బాధ్యతావిరహితంగా, ప్రజలను ఆకర్షించేందుకు గాను పెద్ద పెద్ద కబుర్లను కాంగ్రెస్ చెప్పదు." అని పండిట్ నెహ్రూ చెప్పారు.

రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందడంతో కాంగ్రెస్ పని పూర్తిఅయిపోలేదని, సాంఘిక ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకురావలసివుందని ఆపని కాంగ్రెస్ ద్వారానే జరగగలదనీ స్పష్టంచేస్తూ అందుకు కాంగ్రెసు సంస్థను సంస్కరించడం అవసరమనీ ఎన్నికలు పూర్తికాగానే తాను కాంగ్రెసును క్రిందనుంచి సంస్కరించుకు రావడానికి కృషిచేస్తానని కాంగ్రెసు అధ్యక్షుడు హామీఇచ్చాడు.

పండిట్ నెహ్రూ గంటన్నరకూ పైగా మాట్లాడారు. 1947 లో స్వాతంత్ర్యప్రాప్తితో దేశవిభజన సంభవించడం మొదలుకొని ఇప్పటివరకూ జరిగిన అనేక సంఘటనలను వివరించి హఠాత్తుగా నెహ్రూ పంథాకాన్ని అందుకోవలసిందుకు వీలుగా మంచి ఏర్పాటుచేశారు. ఈ ఐలెండ్ గ్రౌండ్సు దక్షిణ దిశను జంఖానాక్లబ్బుకు దగ్గరగా 8 అడుగుల యెత్తున ఒక వేదికను నిర్మించారు. దాన్ని త్రివర్ణదీపాలతోను, పతాకాలతోను అలంకరించారు. స్త్రీలకు ప్రత్యేక ఆవరణ ఏర్పరచారు. పత్రికలవారికి, ఆహ్వానితులకు ముందు భాగంలో ఏర్పాటు జరిగింది. స్వచ్ఛందసేవకులు, పోలీసువారు ఒకరితో ఒకరు కలసి సభ క్రమంగా జరిగేటటు ప్రయత్నాలు చేశారు. దూరశ్రవణ యంత్రాలు మైదానంలో సగంభాగంలో ఏర్పరచారు. ఆరు గంటలయ్యే సరికి శ్రీ నెహ్రూ వస్తున్న సవ్వడి ప్రజ పసికట్టి జయ ఘోషలు పెట్టారు. నెహ్రూ వారి ఆనందాతిరేకాన్ని ముకిలిత హస్తాలతో స్వీకరిస్తూ ఉపన్యాసవేదికకు చరచర ఎక్కి వెళ్ళారు. సభాసదులందరికీ తమ దర్శనాన్ని లభ్యం చెయ్యాలని అన్ని మూలలకు చిరునవ్వు ముఖంతో ఆయన తిరిగారు. నెహ్రూ కొద్దిసేపు మాట్లాడేదానికి ఒక వంక దూరశ్రవణ యంత్రాలు చెడిపోగా ఒక వ్యక్తి అరిచిన ఆ అరుపు విని 'మీ కంఠం దూరశ్రవణ యంత్రంలాగ ఉన్నదని నెహ్రూ ఛలోక్తి చేశారు. ఏర్పాట్లు ఇంకా బాగాచేసి ఉండవలసిందని ఆయన ప్రక్కన

2 వ పేజీ చూడుడు

"మలయాలో కమ్యూనిస్టు చర్యలు యుద్ధస్థాయికివచ్చినవి"

ముందు అనుసరింపవలసిన కార్యక్రమాన్ని వివరిస్తూ లెఫ్టినెంట్ జనరల్ బ్రిగ్స్ ప్రకటన

కౌలాలంపూర్, నవంబర్ 27: "మలయా కమ్యూనిస్టులు తమ ఉనికికి మోసం రాకుండా కాపాడుకునే నిమిత్తం తమ పద్ధతులనూ ప్రయోగించి తమ తిరుగుబాటును యుద్ధ స్థాయిలోకి తీసుకుని వచ్చారు. వారిపై మన చర్యలను తీవ్రతరం చేయటంవల్ల అన్ని యుద్ధాల్లోనూ జరిగినట్లే ఇక్కడా జరిగింది." అని మలయాలో విప్లవ నిరోధక చర్యల అధికారి లెఫ్టినెంట్ జనరల్ బ్రిగ్స్ నేడిక్కడి ప్రకటించారు.

తన స్థానంలో కొత్తగా నియమించబడ్డ జనరల్ లాక్ హార్ట్‌కు అధికారం అప్పగించేముందు మలయా పరిస్థితిని విలేఖరుల గోష్ఠిలో ఆయన వెల్లడించారు.

"విప్లవ చర్యలు యుద్ధస్థాయిలోకి రావటంవల్ల మనకుకూడా పెద్ద నష్టాలు రావచ్చును. మలయా కమ్యూనిస్టు విప్లవం కేవలం సైనిక సమస్యేకాదు. కమ్యూనిస్టుల మనస్థయిర్యాన్ని నాశనం చేస్తూ, మరొక ప్రక్కన ప్రజల నిబ్బరాన్ని నిలబెట్టాలి. ప్రజల్లోనే ఉన్న కమ్యూనిస్టులు, వారి సహాయులు మనకు ప్రధాన శత్రువులు. గడచిన 6 నెలలలోనూ కమ్యూనిస్టు సంచలనం ఎక్కువయింది. తమ నష్టాల్లో సగానికి పైగా మనకు నష్టాలు కలిగింద కలుగుతున్నారు" అని ఆయన వివరించారు.

ఫిలిప్పిన్స్‌లో అశాంతి

మానిలా, నవంబర్ 27: ఫిలిప్పిన్ ప్రభుత్వ సేనలతో గత వారాంతం 'హుక్ బలహప్' (కమ్యూనిస్టు) గెరిల్లాలు లూజాన్, ఇలోలియో దీవుల్లో జరిపిన సంఘర్షణలలో 20 మంది గెరిల్లాలు మరణించారని ఒక సైనికోద్యోగి నేడు వెల్లడించారు.

ఇటలీలో కమ్యూనిస్టు ప్రదర్శనాలు: 800 అరెస్టు

రోమ్, నవంబరు 27: అట్లాంటిక్ ఒప్పందానికి అనుమతి దెలపడానికి గాను నేడు కమ్యూనిస్టులు రోమ్ నగరంలో చేసిన ప్రదర్శనాల సందర్భమున ఇటాలియన్ పోలీసులు 800 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేశారు. పశ్చిమ ఐరోపాయందలి పార్టీలన్నిటికంటే బలీయమైన ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీసభ్యులు ప్రభుత్వంవారి ఆజ్ఞను ఉల్లంఘించినట్లు, జట్టుగా చేరి శాంతి కేకలు వేస్తూ వీధులలో తిరిగారు. వీరిని పోలీసులు లారీలలో ఎక్కించి పోలీసుస్టేషన్లకు తీసుకొనిపోయారు. వీధులలోను, పార్కులలోను పోలీసులకున్నూ, కమ్యూనిస్టులకున్నూ కొట్లాటలు జరిగినట్లు తెలిసింది. అరెస్టయిన వారిలో చాలామందిని తరువాత వదలివేస్తారు.

మధ్యప్రాచ్య రక్షణ

అరబ్ ప్రతినిధుల నిర్ణయం

పారిస్, నవంబరు 28: మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థ నిర్మాణం విషయంలో పశ్చిమదేశాలు చేసిన ప్రతిపాదనలకు వెంటనే సమాధానాలు పంపవలసిన అగత్యమేమీ లేదని అరబ్ రాజ్యాల ప్రతినిధులు నిర్ణయించినట్లు ఇక్కడి అరబ్ వర్గాలవారు గతరాత్రి చెప్పారు. బ్రిటన్‌తో పాలస్తీనా పోరాటంలో ఈజిప్టును బలపరుస్తున్నట్లు తమ తమ ప్రభుత్వాలు ప్రకటించిన కారణంచేత, ఈ వివాదం విషయమై తరచు సంప్రదింపులు జరుపవలసిన పనికూడా లేదని వారు నిశ్చయించారట,

బ్రిటన్, ఈజిప్టులకు మధ్యవర్తిత్వం నెరపడానికి ఇరాక్ ప్రధానమంత్రి నూరీ ఎస్. సయ్యద్ పాషా చేసిన ప్రయత్నాలను ఈజిప్టు అమోదించలేదని అరబ్ వర్గాలవారు ప్రకటించారు.

శ్రీ ప్రకాశ నామినేషన్‌పై దావా

అలహాబాద్, నవంబరు 28: కేంద్ర శాస్త్రపరిశోధన మంత్రి శ్రీ ప్రకాశ గారి నామినేషన్ చెల్లదని నిర్ణయించవలసిందిగా కోరుతూ ఆయన ప్రత్యర్థి కె. కె. భట్టాచార్యగారు నేడు అలహాబాద్ హైకోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నారు.

బొంబాయి శాసనసభకు ఎన్నికలు

పోటీలేకుండా అప్పుడే కాంగ్రెస్‌కు 2 స్థానాలు

బరోడా, నవంబర్ 27: బొంబాయి శాసనసభకు బరోడా జిల్లా నుంచి ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నిక అయినారు.

[illegible] ఉజ్జయినీ నుంచి షెడ్యూల్డ్ జాతిప్రతినిధిగా నిలిచిన భాయ్‌జీ భాయ్ పి. టాడ్వీ, నాస్‌వాడ్ నుంచి షెడ్యూల్డ్ జాతి ప్రతినిధిగా నిలిచిన మూలాభాయ్ సి. టాడ్వీ గార్లు కాంగ్రెసు తరఫున ఎన్నిక అయినారు. వారి ప్రత్యర్థులు నామినేషన్లను రిటర్నింగు ఆఫీసర్లతోసి వేశారు.

బరోడానుంచి మరొక కాంగ్రెసు అభ్యర్థి పోటీలేకుండా పార్లమెంటుకు ఎన్నిక అయినారు. బరోడా-పాంచ్ మహాల్ నియోజక స్థానంలో కాంగ్రెసు అభ్యర్థి రూపాజీభాయ్ జీ. పరమార్ గారికి పోటీగా ఎవ్వరూ నిలబడలేదు.

హిమాచల ప్రదేశ్ శాసనసభకు మరొక కాంగ్రెస్ అభ్యర్థి ప్రత్యర్థులను ఓడించి ఎన్నిక అయినారు. మనాలీ నియోజక స్థానంలో కాంగ్రెసు అభ్యర్థిగా నిలచిన సీతారాంగారు గెలిచినట్లు నేడు ఫలితం ప్రకటించబడ్డది. అదే శాసనసభకు పచ్చూర్ నుంచి నిలిచిన స్వతంత్ర అభ్యర్థి రాందయాళ్ గారు ఎన్నిక అయినట్లూ, పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి గోవిందరాంగారు డిపాజిట్ పోగొట్టుకున్నట్లూ ప్రకటించబడ్డది.

మొత్తం 68 స్థానాలుకల హిమాచల ప్రదేశ్ శాసనసభలో ఇప్పటికి 5 గురు కాంగ్రెసు అభ్యర్థులు, ముగ్గురు స్వతంత్రులు ఎన్నిక అయినారు. మిగిలిన స్థానాల ఫలితాలు రావలసిఉన్నది.

పశ్చిమ బెంగాల్ శాసనసభకు అలీపూర్ నుంచి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి దేవేంద్రబ్రహ్మమండల్ ఎన్నిక అయినట్లుగా ప్రకటించరాదని కలకత్తా హైకోర్టు నేడు తాత్కాలిక ఇంజంక్షన్ జారీచేసినది. మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసరుతోసి వేయటం అక్రమమని పెట్టుకున్న దరఖాస్తుమీద ఈ తర్జ తీసుకోబడ్డది.

బరోడానుంచి పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచిన శ్రీమతి హంసా మెహతా నామినేషన్ రిటర్నింగుఆఫీసరుతోసి వేశారు. బరోడా విశ్వవిద్యాలయ వైస్ చాన్సెలర్‌గా ఆమె ప్రభుత్వంవద్ద పారితోషికం పొందుతున్నందున ఆమె నామినేషన్ తోసివేయబడ్డది.

"ఈ దక్షిణదేశ యాత్ర నా మనస్సుకు ఉల్లాసాన్ని కలిగించింది"

ఢిల్లీ వెళ్లబోతూ పండిట్ నెహ్రూ ప్రకటన: విమానాశ్రయంవద్ద ప్రధానికి ప్రముఖుల వీడ్కోలు

మద్రాసు, నవంబరు 28: పండిత జవహర్‌లాల్ నెహ్రూ సపరివారంగా ఇవాళ ఉదయం 7 గంటలకు మీనంబాకం విమానాశ్రయంనుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లినారు. విమానాశ్రయంవద్ద వారికి, గవర్నరు, మంత్రులు, పురప్రముఖులు హృదయపూర్వకమైన వీడ్కోలు ఇచ్చారు. కాంగ్రెసు పూర్వాధ్యక్షులు డాక్టరు పట్టాభి సీతారామయ్య, మద్రాసు గవర్నరు కృష్ణసింగ్‌జీ, భావసింగ్‌జీ, ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామిరాజా, మంత్రులు లెజ్జవాడ గోపాలరెడ్డి, హోలా హార్వీ సీతారామరెడ్డి, పెరుమాళ్‌స్వామిరెడ్డి, కె. మాధవమీనన్, ఎం. భక్తవత్సలం. తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ నాడార్, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి, కొన్నిలు ఉపాధ్యక్షులు కత్తె, వెంకట స్వామి నాయుడు, శ్రీమతి పుట్టి అమ్మాళ్ అమ్మ, అమ్మాస్వామి నాథన్. మున్సుసువారు వీడ్కోలు ఇవ్వడానికి వచ్చారు. బి. జి. సంజీవి, నగర పోలీసు కమిషనరు దేవసహాయం, చెంగల్పట్టు కలెక్టరు. డి. ఎన్. పి. గవర్నరు ప్రయివేటు కార్యదర్శి హెచ్ సాంబమూర్తి, మిలిటరీ కార్యదర్శి మేజర్ రెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి కె. రామునిమీనన్, ఉపకార్యదర్శి పి. ఎస్. రామచంద్రన్ ప్రభృతులు హాజరయ్యారు.

ఉదయం 5 గం.ల నుంచి నెహ్రూ 6-50 కు విమానాశ్రయానికి వచ్చేవరకూగూడా మీనంబాకంలో మంచి వాన కురుస్తూనే ఉంది. శ్రీ నెహ్రూ రావడంతోనే గవర్నరుముఖ్యమంత్రి, తమిళ కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు సాదరపూర్వకంగా ఎదురేగి పుష్పమాలలు సమర్పించారు. పోలీసులు గౌరవ వందన మాచరించారు. పండిత నెహ్రూ అక్కడ ఉన్న మంత్రులు, పురప్రముఖులు, పత్రికా ప్రతినిధులతో కరచాలనంచేసి కుశల ప్రశ్నలు వేశారు.

గవర్నరుగారు మా హృదయపూర్వకమైన వీడ్కోలును స్వీకరించండి. సుఖంగా ఢిల్లీ చేరండి. మళ్ళీ త్వరలో నే మీ దర్శన భాగ్యం లభిస్తుంది "అని ఆశిస్తున్నారు" శ్రీ పంతులు రెడ్డిగారు "ఆంధ్ర పంచాలాన్ని గూర్చి మా విజ్ఞప్తిని మరవకండి" అని శ్రీ నెహ్రూను హెచ్చరించారు. మద్రాసుకు డిసెంబరులో అయిగు గోజులు ఇవ్వవలెనని మద్రాసు వాసులు కోరారు. వారు కురుస్తున్నందున హెచ్చు జనసమూహం విమానాశ్రయానికి రాలేదు గాని గిండీ ప్రభుత్వభవనంనుండి, విమానాశ్రయం వరకు అచ్చటచ్చటఆబాలగోపాలము కుప్పలు కుప్పలుగా నెహ్రూ దర్శనం చేసుకున్నారు. విమానాశ్రయంవద్ద ఐ. సి. పోలీసు అధికారులను నెహ్రూకు పరిచయం చేశారు.

నెహ్రూ కృతజ్ఞత

ఇక నెహ్రూ విమానం దగ్గిరకు చేరబోయే వరకి తమ సందేశం ఏమిటి? పత్రికాప్రతినిధులుఅడగ్గా శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారు.

"నాయీ దక్షిణదేశయాత్ర ఒక విధంగా నా మనస్సుకు ఉల్లాసాన్ని కల్గించింది. ఎక్కడకు వెళ్లినా ప్రజలు ప్రదర్శించిన అపూర్వమైన ఆదరాన రాగాలు నా హృదయాన్ని ఆర్ద్రం చేసినవి. వారు చూపిన ఈ అత్యాజానురాగమునకు ఏ విధంగా నా కృతజ్ఞతను వెల్లడించవలెనో తెలియకున్నది."

ఆంధ్ర రాష్ట్రం

'మరి ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి తాము ఏమైనా సెలవు ఇచ్చేది లేదా' అని ఒక పత్రికా ప్రతినిధి అడిగ్గా శ్రీ నెహ్రూ 'ఇప్పుడు కాదు, ఇప్పుడు కాదు' అని చిరునవ్వుతో సమాధానమిచ్చి గవర్నరు ప్రభృతులతో విమానందగ్గిరకు వెళ్ళారు.

విమానంవరకు తమను సాగనంపవచ్చిన చిన్న పెద్దలవద్ద నెహ్రూ సెలవు తీసుకుని ప్రసన్నవదనంతో విమానం ఎక్కారు. ద్వారంవద్ద నిలబడి 'జైహింద్' 'జైహింద్' వందనమాచరించగా, జైహింద్. అని అక్కడచేరినవారు ప్రతివందన మాచరించారు. విమానం బయలుదేరే సమయానికి వాతావరణ ఆకాశంలో కొంత తెరిపిఇచ్చింది. శ్రీ నెహ్రూ విమానం అంబరవీధికి ఎగిరినాక చేనులుఊపుతూ అక్కడ చేరినవారు సెలవు తీసుకున్నారు.

పండిట్ నెహ్రూ ఉపన్యాసం పూర్తిపాఠం—3, 4 పేజీల్లో ప్రత్యేక చిత్రాలు 6 వ పేజీలో

రాష్ట్రంలో ధాన్యంధర పెంచడానికి కేంద్రప్రభుత్వ అనుమతి

డిసెంబరు 2 నుంచి మణుక్కు ఎనిమిది అణాలు ఎక్కువచేయడానికి నిర్ణయం

మదరాసు, నవంబరు 28: డిసెంబరు 2వ తేదీ నుంచి ఈ రాష్ట్రంలో ధాన్య సేకరణ ధరను మణుకు 0-8-0 నాణెం (బస్తా 1 కి రు 1-0-0) పెంచుటకు ఇండియా ప్రభుత్వంవారు అంగీకరించారు. ఈ పెంపకం శీఘ్ర ధాన్యసేకరణఅమల్లోవున్నప్రాంతాలకేవర్తిస్తుంది.

ప్రస్తుతం తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, తంజావూరు, మలబార్, నీలగిరి జిల్లాలలో అమల్లోవుంది.

లెవీ పద్ధతిని సేకరణజరుగు జిల్లాలకు, కేమనింగ్ రద్దుఅయిన జిల్లాలకు కూడా ఈ పెంపకం వర్తించగలదు.

ఈ పెంపకంవల్ల మణుకు బియ్యం ఖరీదు 0-12-0 ల వరకు పెరుగుతుంది అంటే బియ్యంకొనే వారూ పరిశీలించ్యాలికి 0-0-6 ఎక్కువ చెల్లించుకోవలసి వుంటుంది.

ధాన్య సేకరణ

ఈసంవత్సరం అనుకున్నట్లు ధాన్య సేకరణ ప్రమాణం పూర్తిఅవన్నదని ఆహార కార్యదర్శి నేడు విలేఖరులతో అన్నారు. మొదట్లో 10 లక్షల టన్నులను సేకరించాలని అన్నారు. కాని దరిమిలా ప్రమాణం 8.5 లక్షల టన్నులకు తగ్గించబడింది. డిసెంబరు నెలాఖరులోగా ఈ మొత్తం సేకరించబడవచ్చునన్నారు.

సూయజ్ ప్రాంతంలోని బ్రిటిష్ సైన్యాలకు సరకుల రవాణా

వాణిజ్య నౌకలపై ఈజిప్టు నిర్బంధాలు

కైరో, నవంబరు 27: ఈజిప్షియన్ కస్టమ్సు అధికారుల అనుమతి లేకుండా బ్రిటిష్ సైన్యాలకు ఉద్దేశించబడిన సరకులను గట్టుకు చేర్చకూడదని ఈజిప్టు ప్రభుత్వం ఈ రోజున వాణిజ్య నౌకా సంస్థలకు సూచించింది.

ఆ సంస్థలకు పంపిన సర్క్యులర్‌లో ప్రభుత్వం ఇంకా ఇలా సూచించినది:- "సూయజ్ కాలువ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యాల ఆక్రమణలో ఉన్న రేవులలో వాణిజ్య నౌకలు సరకులు దింపితే, కస్టమ్స్ నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి గాను వాటిపై తగిన చర్య తీసుకోవలసిరావుతుంది. ఈ జిప్షియన్ కస్టమ్సు అధికారులు పనిచేస్తున్న సూయజ్, సయీద్ రేవులలో మాత్రమే పన్నులు చెల్లించిన తరువాతి సరకులు దింపవచ్చు."

ఈలోగా ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిని రద్దు చేస్తూ, సూడాన్, ఈజిప్టులను ఏకీకరించడానికి, సూయజ్ కాలువ ప్రాంతంనుండి బ్రిటిష్ సైన్యాలు వైదొలగేటట్లు చేయడానికి ప్రభుత్వం జరిపిన తర్జనలను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ ఫరూక్ రాజుకు పంపే సందేశం ముసాయిదాను పార్లమెంటు తయారుచేసినది.

బ్రిటిష్ సైనికులపై ద్రావకపు బుడ్లు విసరుట

పోర్టుసయీద్, నవంబరు 27: ఈజిప్షియన్ పోలీసువారి దళాలు ద్రావకపు బుడ్లు విసరడం ప్రారంభించిన కారణంచేత, రక్షణకుగాను బ్రిటిషు సైనికులు కర్రికు గాజు పలకలు తగిలియుకొనడం మొదలు పెట్టారు. బ్రిటిషు సైనికులపై ద్రావకపుబుడ్లు విసరిన సంఘటనలు నిన్న రెండు జరిగినవి.

ఈజిప్టులోని బ్రిటిషు సైన్యాల అధిపతి జనరల్ ఎర్స్కైన్ కేంద్ర కార్యాలయం ఉన్న హెలియోపోలిస్ ప్రదేశంలో ప్రతీపశక్తులు తలెత్తి అభ్యుదయశక్తుల వణచివేయడానికి తీవ్రంగా కృషిచేస్తున్నవనీ, ఆ ప్రతీపశక్తులను సమూలంగా నాశనంచేయకపోతే దేశం అధోగతి పాలైపోతుందనీ, ఆ ప్రమాదాన్ని నివారించడానికి తానా దీక్షతో లక్ష్యం సిద్ధించేవరకూ పోరాటం సలుపుతానని పండిట్ నెహ్రూ స్పష్టంచేశారు.

ప్రారంభ దృశ్యాలు

దాదాపు నాల్గు లక్షల మంది జనం కాంగ్రెసు అభ్యర్థుని ఉపన్యాసాన్ని నిశ్శబ్దంగా విన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకే ఐలెండ్ గ్రౌండ్సుకు జనం తండోపతండాలుగా రావడం ప్రారంభమైంది. ప్రజలు సుఖంగా



గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక బ॥ అమా॥

1951 సం॥ నవంబరు 29 గురువారం

శు॥ అమావాస్య ఉ 6-39 కు ప్రథమ తె 3-6 అనూ ప 12-39 వర్జ్యం సా 5-37 ల 7-2 కు.

మార్గశీర్ష మాసము

శు॥ ద్వితీయ నవంబరు 30 శుక్రవారం శు॥ ద్వితీయ రా 11-36 జ్యే ప 9-57 వర్జ్యం సా 5-3 ల 6-28 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేదువు యొవరిందిన పరవం, యప్రయోజనము తన మనంబున తగు దా వాడంబు పవిపేయనివికి పరాయణము పరపరర్మపథమాం కెంద్ర. (మహాభారతము)

ఖర సం॥ కార్తిక బ॥ అమా॥

గురువారం

నెహ్రూ స్పష్టోక్తులు

తిరువాన్‌కూరు – కొచ్చిన్ యూనియన్‌లో పర్యటనం ముగించుకొని మద్రాసు వచ్చి ఇచ్చిన ఉపన్యాసంలో కాంగ్రెసు ఎన్నికల్లో గెలిచే మాట నిజం అని నెహ్రూ అతి స్పష్టంగా ప్రకటించారు. ఆయన అన్న మాటలు ఇవి: కాంగ్రెసు ఏమి మాట్లాడినా బాధ్యతతో మాట్లాడాలి. కారణం, ఇప్పుడు దేశాన్ని నిర్వహించే బాధ్యతను కాంగ్రెస్ వహిస్తున్నది. ఇకముందు గూడా నిర్వహిస్తుంది. అందులో అనుమానం ఏమీ లేదు.

అయితే ఈ విజయం ఒక్క కాంగ్రెస్‌కే దక్కి, తక్కిన పార్టీలన్ని, మాడిపోవాలని, ఏకపక్షప్రభుత్వాన్ని ఈ దేశంలో సాగించాలని, కొందరు అంటున్నట్లు, నెహ్రూ భావించడం లేదు. "ఇతరపార్టీలుఎందుకు వుండరాదో, నాకు అవగతం కావడం లేదు. నా మటుకు నేను అట్టి పార్టీలు వుండాలనే కోరుకుంటున్నాను. దేశంలో అన్ని స్థానాలలోను తనే నెగ్గాలని, ఒక్క కాంగ్రెసే కాదు. మరేపార్టీ భావించినా, అట్టి భావన సబబుకాదు. ప్రతిపక్షం అంటూ వుండాలి. అవ్వడే సంఘర్షణ అంటూవుంటుంది. జీవితమే ఒక సంఘర్షణ. అట్టి సంఘర్షణ మే లేకపోతే, పార్టీబు కలుషితాలు అవుతాయి. వ్యక్తులు ప్రమత్తులౌతారు.' అని నెహ్రూ తన అభిమతం ఏమిటో బాహాటంగా చాటి చెప్పారు.

కాని దేశంలో ఈ ఎన్నికల్లో వోటీ చేయడానికి నిలబడుతున్న పార్టీలను, స్వతంత్రులను లెక్కపెట్టిచూస్తే, ప్రజాస్వామ్యం నడవవలసిన పద్ధతిని తెలిసిన ఎట్టి వ్యక్తికైనా ఆశ్చర్యం వేస్తుంది. ఎందుచేతనంటే బహుపక్షనాయకత్వం బహునాయకత్వం లాగే వుంటుందిగాని, దేశంయొక్క స్థిరత్వానికిగాని, ప్రభుత్వం యొక్క అస్తిత్వానికి గాని అది ఎన్నడు ప్రోది చేయలేదు. అందుకు ఫ్రాన్సు ఒక ముఖ్యమైన ఉదాహరణం. బహుపక్ష నాయకత్వంవల్ల దేశం ఎన్ని అవకతవకలకు లోను కావలసివస్తుందో, వర్తమాన ఫ్రెంచి రాజ్య చరిత్రను జరిశీలించినవారికెవరికైనా తెలుస్తుంది. స్వతంత్రులుగా నిలబడుతున్నవారి నంగతిమరీ గోలగా వుంది. ఏ విధానాలు, ఏ కార్యక్రమాలు, ఆధారంగా చేసుకొని వీరు నిలబడుతున్నారు? ఈ ప్రశ్నకు ఆ నిలబడుతున్న వారికి సమాధానం తెలియదు. అట్టివారిని శాసనసభలకు లెచ్చి ప్రజలు బావుకోకల్గింది ఏమి వుంటుంది?

ఈ అన్ని విషయాలను మథించగా తేలుతున్న విషయం ఏమిటంటే, సుస్థిరమైన, దేశం యొక్క అభ్యున్నతికి దారితీయగల్గిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల ఏదో ఒక పక్షం అన్ని పార్టీలకన్నా అధిక బలంతో నెగ్గేటట్లు మాచుకోవాలి. ఈమధ్యనే ఇజ్రాయిల్‌లో జరిగిన ఎన్నికల ఫలితాలను ఆ అనంతరం, ఎన్నికల్లో నెగ్గి కూడా తాను, తన పార్టీ ప్రవచించిన విధానాలను అమలు జరుపడానికి వీలులేని స్థితిలో ప్రధాని బెన్‌గూరియన్ పడిన పద్ధతిని చూస్తే ఇది ఎందుకో అవగతమౌతుంది. బెన్‌గూరియన్, ఆయన పార్టీ అయితే ఎన్నికల్లో నెగ్గారు. కాని పార్లమెంటులో మరి ఎన్నో పక్షాలు గూడా తావు చిక్కించుకున్నాయి. వీరందరూ కలిసినా, ఆయనకు వున్నంత బలంలేదు. వారిలో కొందరిని కలుపుకోక, ఈయన పని జరగదు. ఈ విధంగా వ్యవహారం అస్తవ్యస్తమై, ప్రభుత్వం ఒక్క విధానాన్ని అనుసరించగల శక్తికి చాలనిదై పోయింది.

అందువల్ల దేశంలో ఓటు హక్కు వున్నవాళ్లంతా చరిత్ర చెప్పిన గుణపాఠాలను తెలిసి, వ్యవహరించవలసిన అవసరం వుంది. ఎందుచేతనంటే ఆ ఓటు వినియోగంమీద దేశంయొక్క భవిష్యత్తంతా ఆధారపడి వుంది. మరి ఇన్ని పక్షాలలో ఏపక్షం దేశ భవిష్యత్తును సురక్షితం చేస్తుంది? ఏ పార్టీ నెగ్గడంవల్ల దేశం అభ్యున్నతిని పొందుతుంది? ఈ ప్రశ్నలకు ఒక్కటే సమాధానం. కాంగ్రెసు నెగ్గడంవల్లనే దేశం సురక్షితం అవుతుంది.

కాంగ్రెస్ ఎందుకు నెగ్గాలి? ఇది విచిత్రమైన ప్రశ్న. కాని దానికి సమాధానం విచిత్రమైన దేమీకాదు. కాంగ్రెస్‌కు వలె వయస్సుచేత వృద్ధి పొందిన సంస్థ మరొక్కటి దేశంలో లేదు. కాంగ్రెసు అంతగా ప్రజల హృదయాలను ఆకర్షించిన పక్షం మరొక్కటి దేశంలో లేదు. కాంగ్రెసు విధానాలకు వలె కాలం యొక్క పరీక్షకు ఆగిన విధానాలు గల మరోపక్షం లేదు. మరి కాంగ్రెస్‌కువలె దేశంలో నలుమూలలా వ్యాపించినపక్షం మరొక్కటి కూడా దేశంలో లేదు. అది అందరికీ తెలిసిన పార్టీ, అందరు ఎరుగున్న పార్టీ. అందరికీ స్వాతంత్ర్యాన్ని, గౌరవాన్ని తెచ్చిన పార్టీ.

కాంగ్రెసు తప్పులు చేయలేదని నెహ్రూయే అనడం లేదు. తప్పులు చేసింది. మనుష్యులకు తప్పులుచేస్తూ వుండటం ఎట్లా నైజమో, ఆ మనుష్యులు ఏర్పాటు చేసుకొన్న సంఘ రూపమైన పక్షాలకు గూడా తప్పులు అంటూ చేయడం అట్లాగే నైజం. "పూర్ణమిదం, పూర్ణమదః"గా ఎవ్వరూ వుండరు. అయినా తప్పులు ఎన్నడం లోకానికి సహజం కాబట్టి, అల్పమైనవాటిని, అల్పమైనవిగా చాటుతూ వుంటారు. ఇది 'తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు' అన్న సామెతకు అనురూపమేగాని మరేమీ కాదు.

కాంగ్రెసు ఎందుకు ఎన్నికల్లో నెగ్గాలో నెహ్రూ ఈ విధంగా వివరించారు: "ఈ ఎన్నికల్లో కాంగ్రెసు గెలిచి తీరాలన్నది నా అభిమతం. ఎందుచేతనంటే కాంగ్రెసు గెలుపులో దేశానికి మేలు వుంది. దేశంలో కాంగ్రెసు కన్నా సుశిక్షితమైన పక్షం మరొక్కటి కన్పించదు. ఇంతగా వ్యవస్థీకరించుకొనిన పార్టీ కూడా మరొక్కటి దేశంలో లేదు. సుస్థిర ప్రభుత్వం దేశంలో ఏర్పడాలన్నా, సక్రమమైన మార్గాలలో దేశం పురోభివృద్ధిని పొందాలన్నా కాంగ్రెసు ఎన్నికల్లో గెలిచితీరాలి. ఈ మాటల్లో అతిశయోక్తి ఏమి లేదు. కాంగ్రెసు, కొంతమంది అంటున్నట్లు, నడపీనుగు పక్షంకాదు. అట్టిపార్టీలు వేరే వున్నాయి. కాంగ్రెసు అద్భుతమైన చైతన్యంతో ప్రాణానిలంలాగా దేశం యొక్కసర్వాంగాలను ఉద్దీపింప జేస్తున్న పక్షం. నెహ్రూ ఈ పర్యటనయే అందుకు సాక్ష్యం.

ఆంధ్రులు: మ్యూజియం

ప్రస్తుతం ఆంధ్రజాతిమాదిరిగానే, ప్రాచీనాంధ్ర వైజ్ఞానిక వస్తు సంపద కూడా పలు ప్రాంతాలలో చిందర వందరై వున్నది. ఆంధ్రులకు ప్రత్యేక కేంద్ర ప్రదర్శనశాల లేకపోవడమే ఈ దౌర్భాగ్య స్థితికి కారణం. మన అమరావతీ, నాగార్జున కొండలకు చెందిన అమూల్య శిల్పావశేషాలు అన్య ప్రాంతాలకు తరలిపోవడానికికూడా ఇదే కారణం.

మొన్న నగరంలో ప్రభుత్వ మ్యూజియం శతవార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ, వయస్సు మళ్లినవారి విషయం ఏమైనప్పటికీ, పాఠశాలలో, కళాశాలలో విద్యాభ్యాసం చేసే ప్రతిబాలుడూ, ప్రతిబాలికా తిరుచు ఇట్టి పురావస్తు ప్రదర్శనశాలలకు వెళ్లి విజ్ఞాన సముపార్జనజేయడం అత్యవసరమని ఉద్బోధించారు. దాదాపు రెండువేల ఏళ్లనాటి, అంతకు పైబడిన చారిత్రిక, వైజ్ఞానిక పురావస్తు సంపదకు ఆలవాలమైన ఆంధ్రదేశం ఒక కేంద్ర ప్రదర్శనశాలకు నోచుకోనకథోపదంశోచనీయంకాదా?

మద్రాసు ప్రభుత్వ మ్యూజియంలో బౌద్ధయుగం నాటి, ఆంధ్రశిల్ప కళాఖండాలు విశిష్ట స్థానాన్ని ఆక్రమించి, ప్రదర్శన కేంద్రానికి వన్నె తెస్తున్నవి.

ఆంధ్రులకు ప్రత్యేక కేంద్ర మ్యూజియం అవసరమనే విషయాన్ని అధికార, అనధికార పూర్వకంగా ఏనాడో గ్రహించినప్పటికీ, ఇప్పటివరకూ ఆ విషయమై తగినశ్రద్ధ వహించడం మాత్రం జరగలేదు.

ప్రాచీన వైజ్ఞానిక వస్తు సంపదసంరక్షణకు, ప్రదర్శనకు ఆంధ్రదేశానికి సడిగడ్డ అయిన విజయవాడలో ప్రత్యేక కేంద్రాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా శ్రద్ధ వహించి కృషిచేయాలి. నాల్గు కోట్లమంది ఆంధ్రులకు ఇట్టి కేంద్రం అందుబాటులో వుండడమేగాక, ఒకానొకప్పుడు కృష్ణా తీరంలో వర్ధిల్లిన ప్రాచీన బౌద్ధ శిల్పావశేషాలను, తదితర అమూల్యవస్తుసంపదను కృష్ణా తీరంలోనే పదిలపరిచినట్లు కూడా అవుతుంది.

కమ్యూనిస్టులపై ఆర్. ఎస్. ఎస్. యుద్ధ ప్రకటన

ఆగ్రా, నవంబర్ 28: "మన మాతృదేశానికి ఒక పీడవలెఉన్న కమ్యూనిస్టులతో పోరాడటానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కంకణం కట్టుకున్నది." అని రాష్ట్రీయ స్వయంసేవకసంఘ నాయకుడు ఎం. ఎస్. గోల్వాల్కర్ నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రకటించారు.

కమ్యూనిస్టులు దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

'అశోక విహార్' లాంటి ఆరోగ్య కేంద్రాలను విరివిగా స్థాపించాలి

తిరువాన్కూర్ వైద్యకళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ నెహ్రూ ఉద్బోధ

తిరువనంతపురం, నవంబర్ 27: నేడు దయము తిరువనంతపురములో వైద్య కళాశాలను ప్రారంభిస్తూ భారతి ప్రధాని పండితనెహ్రూ యిలా అన్నారు. వ్యాధులకు చికిత్స చేయడంకంటె అవి రాకుండా నివారించడం ప్రజారోగ్యానికి ఎక్కువ శ్రేయస్కరం. అటువంటి వ్యాధి నివారణార్థమైన ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రమంతటిలో విరివిగా ఏర్పాటు చేయాలి. ప్రతి రాష్ట్రంలోను ప్రజారోగ్య వ్యవహారశాఖ కేంద్రాధికారముతో నిమిత్తము లేకుండా స్వయం నిర్వహణ సంస్థతో యాపం గా వృద్ధిపొందాలి. ఆధునిక పద్ధతిగా ఆస్పత్రులు అనేక కేంద్రాలలో ఏర్పాటు అవుతున్నాయి. కాని, ఆరోగ్యాశ్రమ కేంద్రములు (అందులో ముఖ్యంగా పిల్లలకొరకు) రాష్ట్రమంతటిలను ఏర్పాటు కావాలి. విద్యావిధానం గాని, వైద్యవిధానంగాని, సంఘాకారమునుబట్టి నిర్ణయింపబడి నిర్వహింపబడుతూ ఉండాలి.

మద్రాసులోని "అశోకవిహార్" అనే సంస్థవంటి సంస్థలు దేశమంతటను అనేక ప్రాంతాలలో నెలకొల్పబడవలెను. అటువంటిసంస్థలు ప్రజల దేహస్వాస్థ్య విషయంలో నే గాక, చిత్తస్వాస్థ్యం విషయంలో కూడా శ్రద్ధ వహిస్తున్నాయి. ఈ కాలంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్యఉండే సంబంధము, కార్మికులకు యజమానులకు మధ్య ఉండే సంబంధము లాగున ఉంటున్నదా? మెడికలు కాలేజీలో ఉత్తీర్ణులైనవారి ప్రతిభా సామర్థ్యం పూర్వముకంటె యిప్పుడు తగ్గింది. కాలేజీలలో తిరుచుగా విద్యార్థుల సమ్మెలు జరుగుతూ ఉన్నాయి. ఇది చాలా శోచనీయం. విద్యా పాండిత్యం తగ్గితే దేశంకూడా క్షీణదశలోకి వస్తుంది."

పిల్లల వ్యాధులనుగూర్చి పరిశోధనలు చేయుటకై తిరువాన్కూరు రాజప్రముఖులు 4 లక్షలు విరాళం యిచ్చారని ముఖ్యమంత్రి ఆ సభలో ప్రకటించారు.

మెడికలు కాలేజీ ప్రారంభోత్సవం ముగిసిన పిమ్మట పండితి నెహ్రూగారు తమ కూచా రైతోసహా కలిసి మద్రాసుకు బయలుదేరి వెళ్లారు. తిరువాన్కూరు ముఖ్య మంత్రియును, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలున్ను, కేరళ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడును వారికి వీడ్కోలు సంగిరి.

పండిత నెహ్రూకు రూ 71 వేలు కాన్క

తిరువనంతపురం, నవంబరు 27: పండిత నెహ్రూగారు తిరువాన్కూరు కొచ్చిను సంస్థానంలో పర్యటించిన 3 దినములలో వారికి మొత్తము రూ 71,000 లు కాన్కగా సమర్పింపబడెను.

పర్షియా ఎన్నికలు

వెంటనే జరగాలనే ఉత్తర్వుపై షా సంతకం

హేగ్ న్యాయస్థానానికి హాజరుకావడానికి ప్రధాని నిర్ణయం

టెహరాన్, నవంబరు 27: పర్షియాలో కొత్త ఎన్నికలు జరుపవలసినదని ఆదేశిస్తూ, తత్సంబంధమైన ఉత్తర్వులపై పర్షియా రాజు ఈ రోజున సంతకంచేశారు.

అయితే ఎన్నికలు పదిరోజులలో ముగియవచ్చు లేక మూడుమాసాలుపట్టవచ్చు అని ఇక్కడి వారు భావిస్తున్నారు. దీనికి పర్షియాప్రజల నిరక్షరాస్యత కారణం.

పర్షియా జనసంఖ్య 1,80,00,000. రాజ్యాంగ చట్టంరీత్యా పార్లమెంటు ప్రతినిధులసభకు 200 మంది సభ్యులను ఎన్నుకొనవలసి ఉన్నది. కాని, మజ్లిస్‌లో 134 స్థానాలుమాత్రమే ఉన్నవి. సెనేట్‌లో 60 స్థానాలు ఉన్నవి. సగంమంది సెనేట్ సభ్యులను పర్షియా రాజు నియమిస్తారు. ఇప్పటి పార్లమెంటులో ఏడు విభిన్న వర్గాలు ఉన్నవికాని రాజకీయ పక్షాలంటూ ఏమీ లేవు.

పర్షియా నూనెతగాదా

హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ప్రస్తుతం ఆంగ్లో – పర్షియన్ నూనెతగాదా పరిశీలిస్తున్నది. ప్రపంచ న్యాయస్థానం పర్షియావాదన విన గోరి పక్షంలో, పర్షియావాదన నిజమే దించడానికిగాను ప్రధానమంత్రి డా॥ మహమ్మద్ మొసాదిక్ హేగ్‌కు వెళ్లుతారని ఉపప్రధాని డాక్టరు ఫతేమీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

నూనెతగాదా పరిశీలించే అధికారం ప్రపంచ న్యాయస్థానానికి లేదని అధిక్షేపిస్తూ, న్యాయస్థానానికి సమర్పించే నిమిత్తం ఒక నివేదిక తయారు చేస్తున్నట్లు డాక్టర్ ఫతేమీ వెల్లడి చేశారు. పర్షియానుండి నూనె కొనడం పశ్చిమ దేశాలు ఇక ముందు కూడా నికి నిరాకరించి నట్లయితే, నూనెను సోవియెట్ రాజ్యాల కూటమికి విక్రయించడం జరుగుతుందని ఆయన సూచించారు.

విద్యార్థులకు, పోలీసులకు సంఘర్షణ

గతరాత్రి జరిగిన సంఘర్షణలలో పాల్గొన్నట్లు అనుమానమున్న విద్యార్థులను అరెస్టు చేయడానికై టెహరాన్ పోలీసులు ఈ రోజున నగరంలోని విద్యాలయాలలో ప్రవేశించారు. ఆ సంఘర్షణలలో దాదాపు 100 మంది గాయపడ్డారు.

కొందరు విద్యార్థులు మొసాదిక్‌కు వ్యతిరేకంగాను, మరికొందరు అనుకూలంగాను నినాదాలు చేస్తూ బయటికి వచ్చి పోలీసులను ప్రతిఘటించారు. నేటి ఉదయము, మధ్యాహ్నముకూడా సంఘర్షణలు జరుగుతూనే ఉన్నవి.

కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలలో పాల్గొన్న ఆరోపణపై 7 మంది విద్యార్థినులు ఒక విద్యాలయం నుండి బహిష్కరింపబడ్డారు. వారిపట్లసానుభూతి ప్రదర్శించడానికై సమ్మె చేసిన ఇతర విద్యార్థినులపై పోలీసులు గతరాత్రి దాడిచేశారు. విద్యార్థినుల రక్షణకు గాను ఇతర విద్యాలయాల విద్యార్థులు కూడా పోలీసులతో పోరాటానికి దిగారు. గతరాత్రి జరిగిన సంఘర్షణలు కారణంగా పోలీసు శాఖాధిపతి జనరల్ మన్సూరీ మొసాయని తన పదవికి రాజీనామా సమర్పించారు.

ఈ రోజున పోలీసులు ఎంత నుండిని అరెస్టు చేసినది ప్రకటింపబడలేదు. పార్లమెంటులో కొందరు సభ్యులు పోలీసుల చర్యలను ఖండించారు.

అమెరికా వాగ్దానం చేయలేదట

వాషింగ్టన్, నవంబర్ 27: పర్షియా ప్రధాని డాక్టర్ మొసాదిక్ డాలర్ ఋణానికి చేసిన అభ్యర్థన విషయంలో అమెరికా ప్రభుత్వం వాగ్దానమేమీ చేయలేదని విదేశాంగ శాఖ ఈ రోజున ప్రకటించినది. డాక్టర్ మొసాదిక్ అభ్యర్థనను విదేశాంగశాఖ ఇంకా పరిశీలిస్తున్నదని కూడా ఆశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కీ. శే. డా॥ ఎం. ఆర్. ఆరాధ్య

మంగళగిరి నవంబరు 27: ఈ వూరిలో 15 సంవత్సరాల నుంచీ వైద్యం చేస్తున్న డా॥ ఎం. ఆర్. ఆరాధ్యగారు నేటి వుదయం లింగైక్యము నొందిరని తెలుప విచారిస్తున్నాము. వీరి స్వగ్రామం ఈమని కీ. శే. ములుగు లింగయ్యశాస్త్రిగారి కుచూరుడు. వీరి వయస్సు 40 పిరికి ముగ్గురు నుగపిల్లలు ఒక ఆడపిల్లా, భార్యవున్నారు.

అగ్రరాజ్య చతుష్టయ సమావేశ ప్రతిపాదన

రాజకీయసంఘానికి బ్రిటన్ అంగీకారం తెలియపరచవచ్చు

పారిస్, నవంబరు 27: ప్రపంచ దేశాల నిరాయుధీకరణ సమస్యలు కూలంకషంగా పరిశీలించే నిమిత్తం, రష్యాతోకలసి అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో పాల్గొనడానికి సంసిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ సమితి రాజకీయసంఘానికి తెలియపరచవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తెలుస్తున్నారు.

అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరగాలని రాజకీయసంఘం ఆదేశించే పక్షంలో, రష్యాతో కలసి అట్టి సమావేశంలో పాల్గొనాలని ఫ్రాన్సు, అమెరికాలు కూడా కోరుతున్నట్ట.

నిరాయుధీకరణ సమస్యలపై చర్చలతోపాటుగా వివిధదేశాల పునర్నిర్మాణాభివృద్ధులకుగాను సమితి నిధి ఒకటి ఏర్పరచాలంటూ భారత ప్రతినిధి శ్రీ బి. ఎన్. రావు నిన్న రాజకీయ సంఘంలో ప్రతిపాదించారు. అగ్రరాజ్యాల సమావేశం జరగాలని కోరుతూ పాకిస్తాన్, సిరియా, ఇరాక్ దేశాలు సంయుక్తంగా ఒక తీర్మానం కూడా ప్రవేశపెట్టినవి. ప్రాక్పశ్చిమాల నిరాయుధీకరణ పథకాలకు ఉన్న విభేదాలు తొలగించే ప్రయత్నంలో నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు జనరల్ అసెంబ్లీ అధ్యక్షునితో సంభాషణలు జరపాలని కూడా ఆ తీర్మానంలో ఉన్నది.

అగ్రరాజ్య చతుష్టయ సమావేశం నిరాయుధీకరణ పథకంపై ఒడంబడిక కుదరడానికి దోహద మిస్తుందని ఇక్కడి ప్రతినిధి వర్గాలవారిలో ఎక్కువమంది విశ్వసిస్తున్నారు.

పాకిస్తాన్ తీర్మానానికి భారత దేశ సముఖత

పారిస్, నవంబర్ 27: 'నాలుగు అగ్రరాజ్యాలవారు సమితి సర్వ సభ్య సమావేశాధ్యక్షుని యాజమాన్యమున సమావేశమై సాయుధ సైన్యముల కంట్రోలుకు, తగ్గింపుకున్ను సర్వనాశకరములగు అణ్వస్త్రాదిక నిషేధము నకున్ను అందరికీ సమ్మతమైన సూచనలను నిర్వచించాలి' అనే తీర్మానాన్ని నిన్న పాకిస్తాన్, సిరియా ఇరాకులు ప్రతిపాదించాయి. ఈ తీర్మానము ఇతర దేశాల వారికి సమ్మతమైనట్లయితే భారతదేశము దానికి అనుకూలంగా వోటు చేస్తుందని నేడు యిక్కడ తెలిసింది. ఉపసంఘాల్లో సైతాను చేర్చుకోవాలని సోవియటుగాని, మరే దేశంగాని ప్రతిపాదించినట్లయితే, ఈసూచనను భారతిదేశం సమర్థిస్తుంది. కాని పరిష్కారాపేక్షకతను గూర్చి మొదట అమెరికా రష్యాలు ఒప్పందానికి రావడం ముఖ్యమని, ఈవిధంగా వారు ఒప్పందానికి వచ్చిన తర్వాతే సైతాను చేర్చుకోవాలా లేదా అనే ప్రశ్న విచారించవచ్చునని భారత దేశం తలుస్తున్నది.

పాకిస్థాన్ ఇరాక్, సిరియాలు ప్రతిపాదించిన తీర్మానమూ భారత దేశం చేసిన సూచనా ఆయుధ విసర్జనము పై సామాన్య చర్చ జరిగిన తర్వాతే చర్చకు వస్తవి.

రష్యాను జయించకలిగినంత ఆయుధబలాన్ని స్వతంత్ర రాజ్యాలు సమకూర్చుకోవాలి

—జాన్ ఫాస్టర్ డలెస్ హెచ్చరిక

డిట్రాయిట్, నవంబరు 27: అమెరికా ప్రభుత్వ సంచార రాయబారి జాన్ ఫాస్టర్ డెల్లెస్ గారు డిట్రాయిట్‌లోని అడ్వర్టయిజింగు క్లబ్బులు సభలో ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు.

"అయిక్యరాజ్య సమితిలో ఆయుధబల నిగ్రహమునకై ప్రతిపాదింపబడిన తీర్మానము విషయములో సమాధానకుదరని యెడల వ్యవహారరీత్యా అందుకు గత్యంతరంగా అనుసరించవలసిన కర్తవ్యం ఏమిటంటే, రష్యా యొక్క దురాక్రమణ చర్యలను నిరోధించుటకుగాను ప్రతీకారంగా దెబ్బకొట్టగలిగినంత సమష్టి ఆయుధబలమును అంగబలమును స్వతంత్ర రాజ్యాలన్నీ ఏకమై ఏర్పాటు చేసికొని రష్యాను హద్దు మీరకుండా బెదరించవలసి యుంటుంది. రష్యాప్రభుత్వం యితర రాజ్యాలను కూడ దీసికొని, క్రమేణ కొన్ని ఆవరించుకొని వస్తోంది. కనుక మనము స్థానిక బలమును వృద్ధి చేసినప్పటికీ, భూగోళంలోని ఒక అర్ధభాగమును కట్టుదిట్టం చేసికొనినప్పటికీ, అట్లాంటిక్కు రాజ్యాల సమష్టిరక్షణ ఏర్పాటు చేసికొనినప్పటికీ చాలదు. అంతకంటే ఎక్కువైన ప్రతీకారబలమును చేకూర్చుకోవాలి. ఈ విధంగా స్వతంత్రరాజ్యాన్ని కలిసి దురాక్రమణచేసే రాజ్యాన్ని శిక్షించగల్గినంత సమష్టి సైనిక బలాన్ని చేకూర్చుకొని దండనాధికారం కలిగియుండి దురాక్రమణ జరగకుండాని రోధించాలి. ఏ దేశానికి ఆదేశం తన సాంతి స్థానికబలముపై ఆధారపడిఉండడం అంతకంతకు తగ్గించి సమష్టి సమితి రాజ్యాల బలం మీదనే ఆధారపడిఉండాలి. రష్యా దేశమధ్యంలోని మార్గసౌకర్యాలమీద దెబ్బకొట్టగల్గినంత సామర్థ్యం యీ సమష్టిసమితిబలానికి ఉండాలి. సర్వాధికారాన్ని కేంద్రీకరించుకొని ఏకఛత్రాధిపత్యం చలాయిస్తున్న యీ నిరంకుశ రాజ్యాన్ని పటాపంచలు చేయగల్గినబలం ఉండాలి. అటువంటి బలాన్ని అయిక్యరాజ్యాలు చేకూర్చి పట్టయితే, రష్యను సైనిక బలాహంకార పూరితులు ఇతరరాజ్యాలమీదకు తమ ఎర్రసేనలను పంపించడంగాని, సమితిసేనల ప్రతీకారమును తమ పెత్తనమీదకు తెచ్చుకోనడంగాని జరగదు. కాని, ఈ దండనాధికారంగల సమష్టి సేన అక్రమ దురాక్రమణ జరిగినప్పుడు మాత్రమే ప్రతీకారచర్యలకు దిగునేగాని తినంతిటతోను కయ్యానికి, కాలుదువ్వదు.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘం

డైరెక్టర్ జనరల్‌గా నారిస్

ఇ. డాడ్ తిరిగి ఎన్నిక

రోమ్, నవంబరు 27: ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయసంఘ సర్వసభ్య సమావేశం ఈ రోజున అమెరికా ప్రతినిధి నారిస్ ఇ. డాడ్‌ను మరి రెండు సంవత్సరాలవరకూ డైరెక్టర్ జనరల్‌గా ఎన్నుకున్నది. ఆ పదవికి మరే ఇతర అభ్యర్థి పేరు కాని సూచింపబడలేదు. బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ బోయిడ్ ఆర్ స్థానంలో ఆహార వ్యవసాయసంఘ డైరెక్టర్ జనరల్‌గా నారిస్ డాడ్ మొదటి పర్యాయం 1948 ఎప్రిల్‌లో ఎన్నుకొనబడ్డారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

కొరియా నుండి విదేశాల సైన్యాల ఉపసంహరణ

ఉన్నతస్థాయిలో సమావేశం జరపాలని కమ్యూనిస్టుల ప్రతిపాదన

పోర్ట్‌సుక్‌జాన్, నవంబరు 28: కొరియానుండి విదేశాల సైన్యాలను ఉపసంహరించే విషయంపై చర్చలకు ఉభయ పక్షాలవారు త్వరలోనే ఉన్నతస్థాయిలో ఒక సమావేశం జరపాలని కమ్యూనిస్టు ప్రతినిధులు నేటి యుద్ధవిరమణ సమావేశంలో ప్రతిపాదించారు.

యుద్ధ విరమణసంధి సక్రమంగా అమలుజరిగేటట్లు చూడడానికిగాను, కొరియాలో అంతటా పర్యటించడానికి అధికారమిస్తూ సంయుక్త సైన్యాధికార వర్గాలను నియమించాలంటూ సమితి ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టులు నిరాకరించారు.

యుద్ధ విరమణసంధి అమలులోనికి వచ్చినతరువాతి యుద్ధ పరికరాల పరిఘరాకాని, సరకుల సరఘరాకాని పెంచకూడదంటూ సమితిచేసిన ప్రతిపాదనను కూడా కమ్యూనిస్టులు నిరాకరించారు. ఇది యుద్ధవిరమణ సంధికి సంబంధించిన అంశం కాదని వారు అభిక్షేపించారు. సంధి కార్యాచరణ పరిశీలకవర్గాల నియామకం అనవసరమని కమ్యూనిస్టులు వాదించారు.

యుద్ధ విరమణకు సంబంధించిన ఇతర పరతులను కమ్యూనిస్టులు అంగీకరించినట్లేనని, అయితే వాటన్నిటిలో ప్రధానమైన పర్యవేక్షక దళాల నియామకానికే వారు నిరాకరించారని సమితి ప్రధాన ప్రతినిధి అడ్మిరల్ జాయ్ చెప్పారు.

ఉభయపక్షాలకు అంగీకారం కుదరవలసిన ప్రధానసమస్యలు ఇంకా చాలా ఉన్నవని పెకింగు రేడియో నేటి ఉదయం ప్రకటించినది. కమ్యూనిస్టులు చేసిన న్యాయమైన ప్రతిపాదనలను అమెరికనులు అంగీకరిస్తే, రాయబారాలు సంతృప్తికరంగా కొనసాగగలవని పెకింగు రేడియో సూచించినది.

నిన్నటి సమావేశంలో యుద్ధవిరమణ సరిహద్దుస్వరూపం ఆమోదింపబడిన తరువాతి యుద్ధరంగంలో అంతిమ పోరాటం సన్నగిల్లినదని అష్టరుస్పైన్యం ప్రకటించినది.

కమ్యూనిస్టుసైన్యాలకు సరకులు సరఫరాచేస్తున్న 180 మోటార్ బండ్లలో అధమం 160 బండ్లను యుద్ధవిమానాలు ధ్వంసంచేసినట్లుకూడా ప్రకటన జరిగినది. గత అయిదురోజుల పోరాటంలో నష్టమైన సమితి సైనికులసంఖ్య 7513 అని సైగాన్ రేడియో ప్రకటించినది. నవంబరు 17 న అమెరికన్ సైన్యాలు విషవాయువు ప్రయోగించినవని పెకింగు రేడియో ఆరోపించినది.

యుద్ధ ఖైదీల మార్పు

ఎజండాలోని తితిమ్మా అంశాలపై చర్చ ప్రారంభించేలోగా ఉభయపక్షాలవారు తమ నిర్బంధంలోఉన్న యుద్ధ ఖైదీల పట్టికలు తియారు చేయాలని నిన్నటి సమావేశంలో అడ్మిరల్ జాయ్ ప్రతిపాదించారు. ఆయనప్రతిపాదనను కమ్యూనిస్టులు అంగీకరించారు.

దక్షిణ కొరియా వైఖరి

ఇప్పటి యుద్ధరంగాన్ని ఉత్తర దక్షిణ కొరియాలమధ్య శాశ్వత సరిహద్దుగా అంగీకరించేతలంపు దక్షిణ కొరియా ప్రభుత్వానికి లేదని విదేశాంగమంత్రి పియుంగ్ టాయో నిన్న పూసాన్‌లో వెల్లడిచేశారు.

అట్లాంటిక్ రాజ్యాల సైనికకోటా హెచ్చింపు

రోమ్, నవంబరు 27: వచ్చేఎండాకాలంనాటికి ఐరోపా ఖండంలోని ఉత్తర అట్లాంటిక్ సాయుధబలాలను 40 డివిజన్లవరకు హెచ్చించాలని అట్లాంటిక్ ఒప్పందంలో చేరివున్న దేశాలమంత్రులు నేడు యిక్కడ సమావేశమై నిర్ణయించారు. ఐరోపియన్ సేనకు ఎక్కువ సైనికులు, ఆయుధ సామగ్రి, కావాలని నిన్న సర్వసేనాధిపతి జనరల్ ఐసెన్‌హోవర్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సభినాడు నేడు మొదట ఈ నిర్ణయంచేశారు. బ్రిటన్ అదనంగా రెండు డివిజన్లను అనగా 7 డివిజన్లను సమకూర్చి వుంచుతుంది. ఫ్రాన్సు వాటా 10 డివిజన్లనుండి 12 డివిజన్లకు, ఇటలీవాటా 3 నుండి 6 డివిజన్లకు, బెల్జియన్ వాటా అనగా బెల్జియమ్

"ప్రతి కార్యక్రమాన్ని వాస్తవిక దృష్టితో ఆచరణసాధ్యాసాధ్యాలను గుర్తించి నిర్ణయించుకోవాలి"

పార్టీల ఎన్నికల ప్రణాళికలను మీము స్పష్టం పండిట్ నెహ్రూ హెచ్చరిక

పౌరసభలో కాంగ్రెస్ అధ్యక్షుని ప్రసంగ పాఠం

జయజయ ధ్వానాలతో దిక్కులు పిక్కటిల్లగా శ్రీ నెహ్రూ ఉపన్యాసం ఇవ్వడానికి లేచారు. ఆ సందర్భంలో మూడేళ్లక్రితం తాము మద్రాసుకు వచ్చినసంగతిని స్మరణకు తెస్తూ ఇల్లా చెప్పారు: 'కాలచక్రం క్షణగతిని పరిభ్రమిస్తూ, రోజు రోజుకూ గొప్ప పరిణామాలు సంభవిస్తున్నవి. ఈ రోజుల్లో నిజంగా మూడేళ్లు అంటే దీర్ఘమైన కాలమే. నేను ఎంతగా ఇక్కడికు రావాలని కుతూహలపడినా, అనేక కారణాల వల్ల ఈ మూడేళ్లలో ఇక్కడికి రాలేక పోయాను. ఇక్కడకు వచ్చినట్లయితే నాకు ఒక విధమైన ప్రమిలమైన ఆనందం కలుగుతుంది. ఉత్తర దేశంలో అరుదుగా ఉండే ఒక ప్రశాంతత ఇక్కడ నాకు గోచరిస్తుంది. నన్నే గాక, అందరినీగూడా ఆకర్షించే ఒక విధమైన సౌందర్యమూ, సౌమ్యత మద్రాసు నగరంలో విలసిల్లుతూ ఉంటాయి. దేహానికి, మనస్సుకు గూడా పనుతను సంతోషాన్ని కల్గించుకోవడానికి ఎంత తరచుగా వీలైతే అంతి తరచుగా మద్రాసు రావడానికి నేను కుతూహలం పడుతూనే ఉంటాను. అయితే దురదృష్టవశాత్తు నన్ను తన్ కొన్న వివిధ సంబంధాలు నేను ఎంతగా రావాలని అనుకుంటూ ఉంటానో అంతగా అడ్డుపడుతూ ఉంటాయి.

'నేను ఇప్పుడు తిరువాన్ కూరు కొచ్చిన్ సంస్థానాల పర్యటనవుంచి తిన్నగా వస్తున్నాను. నేను నాలుగయుదురోజుల క్రితం ఈదీర్ఘ ప్రయాణానికి పూనుకున్నాను.' బొంబాయిలో ఒక పూట, తిరువాన్‌కూరు కొచ్చిలో 2½ రోజులూ, యిక్కడి ఒక పూటపైగా వుండటం సంభవించింది. ఈస్వల్ప కాలంలో ప్రతిచోటా గూడా యిట్టిమహా జనసమూహాలు, నాకు హృదయపూర్వకమైన స్వాగతాలు ఇచ్చినాయి. రస్తాలపక్కన ఎక్కడబడితే అక్కడ జనం సుంపులు సుంపులుగాచేరి నాకు అదరపూర్వకరగా స్వాగతమిచ్చారు. ఈవిధంగా 40, 50 లక్షల ప్రజలతో నన్నిహితత్వం నాకు లభించింది. అయితే వారిలో ప్రతివారితో ప్రత్యక్షపరిచయం లేకపోయినా వారిదర్శన భాగ్యం నాకు అబ్బింది. నాల్గయిదు రోజుల్లో యింతి జనసముద్రాన్ని కలుసుకోవడం విశేషమేనని అవాలి నేనీ అంశాను ఉజ్జాయింపుగా సుమారుగ చెప్పాను.

ఈసమయంలో ఒకవంక శబ్ద విపులయంత్రాలు విఫలమైనందున ఆ ప్రక్క సర్దుచే కూరడానికి [illegible] ఒకేసారి తిమ ఉపన్యాసాన్ని ఆపి, తర్వాత మళ్లీ తిమ ఉపన్యాసాన్ని ఈ విధంగా కొనసాగించారు:

ఉల్లాసకరమైన సంగతి

"ఎంతో పెద్ద పెద్దప్రజాసమూహంలో చరించడానికి అలవాటుపడిన నావంటి వాడికి నా బలిష్ఠులైన జన సమూహం అంటే మాటలుగాదు. అప్పుడప్పుడు దైహికంగా నాకు శ్రమ అనిపిస్తూనే వచ్చింది. అయినా ఈ సమ్మోహనమైన అనుభవంతో, మనస్సుకు కల్గిన ఉల్లాసంతో అది అంతగా అనుకోదగిందిగాదు. ఢిల్లీ ప్రభుత్వ కచేరీలో మునిగి తేలుతుండిన నాకు ఈ అనుభవం గాఢనిద్రనుంచి లేచిన వానివలె, చైతన్యస్ఫూర్తి కల్గించింది. ఈ జనాన్ని చూచినప్పుడు నాకు ఆశ్చర్యమూ, ఉల్లాసమూగూడా కల్గినాయి. అనేక మైళ్లు దూరంనుంచి నన్ను చూడాలనీ, నేను చెప్పింది వినాలనీఎందరో కుతూహలంతో వస్తున్నారు. కొందరు ఈ విచిత్రవ్యక్తిని చూడాలని మాత్రమే వస్తున్నారు. (నవ్వు) అయితే నాపై బడినభారం మరుతరైమైంది. వారు నా మంచి ఏదో ఆశించివస్తున్నారు. అట్టివేడ నాభాగ్యత మరీ గురుతరమై ఉంది. వారి ఆదరాను రాగాలకు నేను వాస్తవంగా కృతజ్ఞుడనే. అయితే కృతజ్ఞత అనే పదం చాలదు. వారి నేత్రాల్లోకి నేను చూచినప్పుడు ఆదరపూర్వకమైన జ్యోతులువలె ప్రకాశిస్తున్నాయి. నన్ను చూచిన వెంటనే వారు పెట్టిన జయఘోషకు ఒక ఉల్లాసమూ, మరొక వంకనమ్రతా వాలోపుట్టుకు వస్తున్నాయి వారి హృదయాల్లో మా మనస్సులోనూ ఆశించినవానికి ప్రత్యేకం కనిపించి ఉండాలి. వారి అయితే ప్రతీకం కావడం కష్టం. అట్టి ప్రమాణానికి ఎవరూ రారేరు. అయినా అది ఆ విధంగా ఉంది. వారి అనురాగ వర్షానికి, ఆశాభావానికి నేను దాసోహం అనుట తప్ప తప్పించుకొనే దారిలేదు. వారు నాపై వేసిన బాధ్యతను స్వీకరించుట తప్ప తప్పించుకొనే ఎత్తులేదు."

'అయితే నేను బయలుదేరిందే నిజంగా ఎన్నికల ప్రచారం నిమిత్తమే. ఎన్నికలకన్న నన్ను ఇక్కడికి ఆకర్షించింది. ఉదాత్తమైంది.

అందుకు భిన్నమైందీ వేరేఉంది. ఎన్నికల్లో కాంగ్రెసు గెలవాలని కోరుతున్నమాట నిజం. దేశ శ్రేయస్సుకోసం కాంగ్రెసుకు జయంకలగాలి. అయితే కాంగ్రెసుకుగాని, మరి ఇతరులకుగాని నేను ప్రచారంచేసి పెట్టడానికి వచ్చిన ఎలెక్షను ఏజెంటును మాత్రంగాను. ఇతరులను ఉద్వేగపరచినటుల ఎన్నికలు నన్ను ఉద్వేగపరచలేవు. భావనలో ఇంకా ఉదాత్తమైన సంగతులు ఉన్నవి. ఎన్నికలు అందు ఒక స్వల్ప స్థానాన్నే ఆక్రమిస్తున్నాయి. తిరువాంకూరు కొచ్చిసంస్థానం నేను ప్రధాన మంత్రిగా గాక కాంగ్రెసు అభ్యర్థిగా వెళ్లాను. అయితే ఒక్కొక్కప్పుడు ఈ రెండు హోదాలను విడదీసి చెప్పడం సాధ్యం గాదు. స్వరాజ్యసమరంలో నాతో సహచరులుగా పాల్గొన్న అనేక సహస్ర ప్రజారీకాన్నేగాక మాతో శృతికలిపిన, నేనుఅదివరకు కలుసుకొనలేకపోయిన లక్షలాది ప్రజల వర్చస భాగ్యం కలుగజేసు కోవడానికి నేను అక్కడకు వెళ్ళాను.

నేను అక్కడకువెళ్లినా, ఇక్కడకు వచ్చినా, భారత ప్రధానమంత్రిగను, కాంగ్రెసు మహాసభాధ్యక్షుడిగను రాలేదు. దేశ దాస్యవిమోచనకు, స్వరాజ్యసమరంలో దీక్షతో పోరినవిమహాయోధునిగానే నిచ్చటకువచ్చాను. ఈ దీక్షలో వంద అపరాధాలుచేసినా గూడా, ఈ పోరాటం తుదివరకు సాగించవలసిందేనని నాప్రతిజ్ఞ(వాగ్దానం) నాకు సంబంధించినంతవరకు ఈపోరాటం అంతంకాలేదు.

అసలు మజిలీ

మనకు రాజకీయస్వరాజ్యం రావడంతో మన పోరాటం ఆగిపోలేదు. రాజకీయ స్వాతంత్ర్యసాధనతో మనం సంకల్పించిన పెద్ద ప్రయాణంలో ఒక మజిలీమాత్రమే సాధించామన్నమాట. ఏ జాతికిగాని పురోగమన పథానికి ఒక అంతం అంటూ లేదు. అల్లానే వ్యక్తుల జీవితంలో గూడా మనము చెయ్యవలసినదెంతో ఉంది. ఇక స్వరాజ్యం వచ్చేసిందిమనం చేతులుకడుక్కుని హాయిగా కూర్చోవచ్చు అనిచెప్పడానికి లేదు. ఒక జాతి జీవనయాత్రలో మజిలీలు తిప్పితే ప్రయాణం అసాంతం అయిందనడానికి లేదు. మన కంటంలో కొనఊపిరి ఉన్నంతవరకు, మన ప్రతిజ్ఞలు నెరవేర్చేవరకు మనం కట్టుకున్న కంకణ విసర్జనకు కాలంకాదు. నేను కాంగ్రెసు స్వచ్ఛందయోధునిగా పాతికొత్తి మిత్రుల పరిచయ భాగ్యానికి ఈ యాత్రను సంకల్పించాను. అయితే కాంగ్రెసు వచ్చిపోతోంది. అసలు వచ్చిపోయింది. అందులో జీవంలేదు. అని వ్రాసేవారి వ్రాతలు, చెప్పేవారి మాటలు కాంగ్రెసు అంటే ప్రజలు చూపిన ఈ అపార, అద్వితీయ ఆదరానురాగాలు చూస్తే నాలో నేనే నవ్వుకొన్నాను. అల్లా వ్రాసేవారికి నిజంగా ప్రజలతో సంబంధమే మృగ్యమైపోయిందనాలి. లేదా తాము ఏమి వ్రాస్తున్నారో, ఏమి మాట్లాడుతున్నారో తెలియని అజ్ఞానాంధతమస్సులో కొట్టుమిట్లాడుతున్నారనన్నా అనాలి. ఎన్నికలకోసం కాంగ్రెసు పుట్టలేదు. ఎన్నికలకు ఏకాకొందరు అభ్యర్థులను పెడదామని బయలుదేరిన పుట్టగొడుగుపార్టీ కాంగ్రెసు గాదు. ఎన్నికలు వస్తాయి. ఎన్నికలు పోతాయి. తరతరాలుగా కష్టసుఖాల్లో ప్రజాహృదయంలో సుప్రతిష్ఠితమైన కాంగ్రెసుకు మటుకు చలనంలేదు. ప్రజాహృదయంలో అచంచలమైనస్థానాన్ని గడించుకొని, ప్రజలు కాంగ్రెసు ఏమి చెబుతుందా అని వర్తమానానికి ఎదురుచూచే చరిత్రపుటల్లాగా నిరీక్షిస్తూన్నంతకాలం కాంగ్రెసుకు ఎన్నికల్లో ఓడినా, గెలిచినా, నేను పరకు చేయను. అయితే యీ ప్రజల విశ్వాసం మూపై ఉన్న అద్వితీయ భారం అని చెప్పాలి.'

సేవాదీక్ష

ఏనుగుపాటుగా ఉన్నప్పుడు మన దీక్షను మనం విస్మరించవచ్చు. కాంగ్రెసువాదులు కొందరు తమపై ఉన్న అపారభారాన్ని విస్మరించారని అంగీకరించక తప్పదు. ప్రబల శత్రువులు పన్నిన వ్యూహాలనుంచి, అడపాతడపా వచ్చిన ప్రమాదాలనుండి, ఉపద్రవాన్నుండి జర్గిన పోరాటాలనుండి మొక్కవోకుండా బయటబడిన కాంగ్రెసుకు విజయమనే పెద్ద శత్రువు మరొకటి సిద్ధంగా కూర్చుంది. వ్యక్తికి గాని, సంస్థకుగాని అది ప్రబలశత్రువు. కాంగ్రెసుకు విజయంవచ్చి, కాంగ్రెసువాదుల శక్తిని పిండివేసింది. విజయగర్వం మనలను సులభులను చేసింది. మన ప్రయాణం పూర్తి కాలేదని, మన లక్ష్యాన్ని చేరలేదనీ మనం మరచిపోయి విజయస్తోత్రాల్లో తనువులను మరచిపోయాం. కాంగ్రెసు, కాంగ్రెసువారూ తప్పులు చేశారన్న మాటకాదనము. తమను ఉన్నతులను చేసిన సంస్థను మరచి కాంగ్రెసువారు స్వల్పాలకు ఆశించినమాట వాస్తవం. చాలమంది తప్పుపుంతలను పడినమాట నిజం. మనం సర్వసామాన్యులైన మానవులం. మనమేమీ దేవతలంగాదు. మనకు ఈ మహితోద్యమంలో మహాత్ముడనే దివ్యజ్యోతి మార్గదర్శకమవడం మన భాగ్యం. అతడే మనలను ఈ రాజకీయ స్వరాజ్యమునే తొలిమజిలీని చేర్చిన సారథి. త్యాగనిరతితో సంప్రాప్తించిన ఆనందాన్ని మరచిపోయినందుకు మనం విస్మరించినదంతా మరచిపోయి మనకు అప్పగించిన పనిని మరచిపోయి, మనకు అప్పగించిన పనిని మరచిపోయి, మనకు అప్పగించిన పనిని మరచిపోయి,

మనసారదందిని

ఎయిపు, తెలుపు, పసిమి, చుట్టుచిగిలి గ్రీం కుసుమవ్యాధులను ఖండించును పీసా 2/4, అనుపానమునకు వందిని అత్తరు సీసా రు 1/- పోస్టేజి వ్రవ్యేరం పి. శి. ఏ. లండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము, పెరిదేపి. (నెల్లూరు జిల్లా)

బంగారం ఉచితం

మా అమెరికా న్యూస్ పత్రికలు చదువుచున్నారని ప్రైమ్‌రోజ్ గాజులు రాగి చీరలలో ఒక పెన్నగొలుసు, ఒక జత చెవులోగుడు రెండు బొందాయి ప్యాకెట్ (తెల్లంగిరాలు) మరియు వలాం న్యూస్‌లో కూపన్ పెట్టెను నేరు వ్రాయండి. ఈ మంచి రమణం పోగొట్టుకొనబడుదురు వెంటనే త్వరపడండి.

IMPERIAL CORPORATION, (A.P.M.)
Halka No 22, Amritsar

శ్రీ రామకోటి భద్రాచలయాత్ర

హరికథలు — పురాణములు

రాజమండ్రినుండి ప్రయాణము తేది 9—12—51
తిరిగి రాజమండ్రి చేరు తేది 16—12—51

ముకొములలో టెంటులు, ఎలెక్ట్రిక్ లైట్లు ఏర్పాటుచేయబడును.
వంటలు బ్రాహ్మణులుచే చేయించబడును.
ప్రతి రాత్రి హరికథలు జరుగుచుండును.
రాజమండ్రినుండి రాకపోకలు, భోజన ఫలహారములతో సహా

మనిషి 1-కి రు. 18-9-0.

రామకోటి సమాజము, రాజమండ్రి. } కార్యదర్శి, పినిశెట్టి ఆదినారాయణరావు.

ఏలూరు మ్యునిసిపాలిటీ.

దిగువ తెల్పిన ఉద్యోగములకు తగిన అర్హతలు కలిగియున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు 10—12—51 తేదివరకు కోరడమయినది.

	జీతము స్కేలు.	అర్హత.
1. కాంపౌండరు (ఆయుర్వేద)	30-1-45	జి. ఒ. 3314 పి. హెచ్. తేది 24-12-48
2. తెలుగు పండితుడు గ్రేడు II	45-2-85	జి. ఒ. నం. 526 ఎడ్యు కేషన్ తేది 1-3-48
3. టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీర్	90-3-105-5-120	జి. ఒ. నం. 2871 పి. హెచ్. తేది 14-10-44
4. టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ డ్రాట్సుమన్	50-3-65-2-75	జి. ఒ. నం. 2871 పి. హెచ్. తేది 14-10-44

యస్. సుబ్బారావు, కమిషనరు.

టెండరు నోటీసు

1. ఈ దిగువ పరామోదుచేసిన కృష్ణా జిల్లా బోర్డు పనులకు సీలు వేయబడిన టెండర్లు (హైవేస్) డివిజనల్ యింజినీరుగారివల్ల వారి ఆఫీసులో 14—12—51 తేది సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడును.

2. ఇతరవివరములు, టెండరు ఫారములు ప్రతి ఒక నకలుకు రు 10-2-6 వంతున చెల్లించి 6—12—51 తేదినుండి సదరు ఆఫీసులో పొందవచ్చును.

3. ప్రతి టెండరుతో కట్టవలసిన డిపాజిట్టు మొత్తము సదరు పనికి ఎదురుగా పరామోదు చేయబడినది.

వరుస నెంబరు	పని పేరు.	కంట్రాక్టరు మొత్తము	డిపాజిట్టు కట్టవలసిన మొత్తము
1.	కోరుకొల్లువద్ద క్యాంబెల్ కాలువపైన వంతెన నిర్మాణమునకు.	రు. 76,000/-	రు. 3,750/-
2.	ఇందుపల్లి తెల్రపోలు రోడ్డు 2/2 మైలులో రోడ్ డ్యామ్ కట్టుటకు	రు. 84,000/-	రు. 4,200/-
3.	బందరు హైదరాబాద్ రోడ్డు 7/4 మైలు నుంచి తిరకటూరుకి వెళ్లే రోడ్డుకు బందరు కాల్వ 39/3 మైలులో వంతెన నిర్మాణమునకు.	రు. 78,000/-	రు. 3,900/-
4.	పీరవల్లివద్ద యేలూరు కాలువ 23/6 మైలులో వంతెన నిర్మాణమునకు.	రు. 54,000/-	రు. 2,700/-

చిలకలపూడి. 24-11-51. } (సం) యస్. టి, జ్ఞానప్రకాశం, డివిజనల్ యింజినీరు (హైవేస్) కృష్ణా జిల్లా.

ఆంధ్రదేశ మంతటా ప్రదర్శింపబడుచున్నది...
మూడర్న్ థియేటర్స్ వారి
ఆదిజన
..పూర్ణ రిలీస్..

ఉత్కృష్టమైన మెహనైటు లోహముతో ప్రస్తుతము తయారుచేయబడినది.



6 బ్రేకు హార్స్ పవర్ మొదలు 258 బ్రేకహార్స్ పవరు వరకు అన్నిరకములు
మంచి నరికరములుగల బ్రహ్మాండమైన హిందూ దేశపు డీసెలు ఫ్యాక్టరీలో తయారైనవి.
అమ్మకమైన తరువాత, ప్రతిజూపర్ డీసెలు ఇంజనకు కావలసిన, అనువదనమైన సేవ చేయబడుటయేగాక, వలసిన విడిభాగములుకూడా అందజేయబడును.
మొదట అమర్చునపుడు తగినసలహా, మరియు, సహాయమును నివ్వబడును. తమ పని అప్పుడప్పుడు పరీక్షించుటకు అనుభవ సాలులైన ఇంజనీర్లను పంపబడును.

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్
సతారారోడ్డు, పూనాసిటీ

"వాలచందు గ్రూపు" వారి క్రొత్తది
SISTAS CE-46-Telugu

ఏజంట్లు: మార్టర్ సన్సు అండ్ కో.(ఇండియా)లిమిటెడ్. సెకండ్ లైన్ బీచ్, మద్రాసు

జపాన్ శాంతిసంధి

బ్రిటన్ సంకరానికి పార్లమెంటు సభ ఆమోదం

లండన్, నవంబరు 28: జపాన్ శాంతిసంధిపై బ్రిటన్ సంతకం చేయడాన్ని కామన్సుసభ నేటి రాత్రి ఆమోదించినది. బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం అనుకూలంగా 349 మంది సభ్యులు ఓటుచేశారు. కార్మికపక్షానికి చెందిన 33 మంది సభ్యులు వ్యతిరేకంగా వోటుచేశారు.

జపాన్ శాంతిసంధిని తీవ్రంగా విమర్శిస్తూ వామపక్ష కార్మికనాయకుడు ఎన్యూరిన్ బివాన్ ఇలా చెప్పారు:—

"బ్రిటన్, యూరపుల క్షేమం పరిగణించకుండా యుద్ధతంత్ర దృష్ట్యా మాత్రమే అమెరికా ఈ సంధి ముసాయిదా తయారుచేసినది. మరి రెండు సంవత్సరాలలోగా ఆటమిక్ యుద్ధం వచ్చేటట్లు చేయడానికి తీసుకున్న ముందటిచర్య ఇది."

జపాన్ శాంతిసంధిపై బ్రిటన్ సంతకం చేయడాన్ని ఆమోదించే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ బివాన్ పైవిధంగా చెప్పారు. ప్రభుత్వచర్యను ప్రతిఘటిస్తూ 14 మంది కార్మికపక్ష సభ్యులు గత వారాంతంలో ఒక తీర్మానంకూడా ప్రవేశపెట్టారు.

పార్లమెంటరీ కార్మికపక్ష నాయకుడు మారిసన్, మాజీస్టేట్ మంత్రి కెనెత్ యంగర్, ఇతర కార్మికపక్ష నాయకులు ప్రభుత్వచర్యలను బలపరిచారు.

36 మంది లేబర్ సభ్యులు-బెవాన్‌తోసహా-పార్టీనాయకుల విజ్ఞప్తులను ధిక్కరించి జపాన్ శాంతి ఒప్పందానికి విరుద్ధంగా వోటుచేశారు. వోటింగులో పార్టీనాయకుల్ని అనుసరించి నప్పటికీ చాలామంది లేబర్ సభ్యులు జపాన్ పునరుద్ధరణవల్ల బ్రిటనుకు పోటీ వస్తుందన్న భయాన్ని వెల్లడించారు.

పార్లమెంటు వోటింగులో జపాన్ శాంతి ఒప్పందాన్ని ధిక్కరించాలన్న వామపక్ష లేబర్ ప్రతిపాదన వోడిపోయింది. అసమ్మతులంగా 38 మంది, ప్రతికూలంగా 382 మంది వోటుచేశారు. అసలు సమావేశానికే రాని లేబర్ సభ్యులు 100 మంది దాకా ఉంటారు.

ప్రపంచ శాంతి

మాజీసైనికుల కర్తవ్యంపై మార్షల్ టిటో హెచ్చరిక

బెల్‌గ్రాడ్, నవంబర్ 28: ప్రపంచమంతటిలోనూ ఉన్న మాజీ సైనికులు ఐక్యతతో తమనైతిక బలాన్ని ఉపయోగించి శాంతిని కాపాడాలని యుగోస్లావ్ ప్రధాని మార్షల్ టిటో నేడు అంతర్జాతీయ మాజీ సైనిక ఫెడరేషన్ ద్వితీయ సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు.

ప్రస్తుతం ప్రపంచశాంతికి సోవియట్ యూనియన్ ప్రధాన శత్రువనీ, దురాక్రమణదారులను సంతృప్తి పరచకూడదనీ ఆయన అన్నారు.

అయితే కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని ఆయన ప్రతిఘంటించారు. ప్రస్తుతం రష్యాలోఉన్నది కమ్యూనిజం కాదనీ, కమ్యూనిస్టు నిరోధోద్యమం సాగిస్తే కొందరు కార్మికులు రష్యా పక్షంలో చేరవచ్చునని, అందువల్ల అది పనికిరాదని ఆయన వారించారు.

ఆత్మరక్షణకు ఆయుధ నిర్మాణం అవసరమయినప్పటికీ, శాంతి రక్షణకు కావలసిన కనీసమొత్తంకన్నా ఎక్కువగా తగ్గించుచేయటం ప్రమాదకరమని ఆయన అన్నారు.

యూరప్‌నుంచి ఆక్రమణ సేనలు తొలగాలి

యూరప్‌నుంచి ఆక్రమణ సేనలన్నీ తొలగిపోయి, అన్ని సమస్యలను ఐక్యరాజ్యసమితికి నివేదించాలని ఆయన సూచించారు.

కాశ్మీరు మధ్యవర్తికృషి

పాకిస్తాన్ మంత్రుల వైఖరి

లాహోరు, నవంబరు 27: పాకిస్తాన్ ప్రధాని ఖ్వాజా నాజిముద్దీను ఆర్థికశాఖామంత్రి, కాశ్మీరు వ్యవహారాల మంత్రులతో సహా నిన్న రావల్పిండి వచ్చారు. రావల్పిండిలో తాము కాశ్మీరు వ్యవహారాలను కాశ్మీరు నాయకులతో చర్చిస్తామని కాశ్మీరు వ్యవహారాల మంత్రి డా॥ మహమ్మద్ హుస్సేన్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఇలా అన్నారు: డా॥ ఫ్రాంక్ గ్రాహం మన ఉపఖండానికి విస్తారని టీవీంచడం తప్ప, ఆయన రావచ్చు. రాకపోవచ్చు. బ్యారిసులో ఇదివరకే ఆయన సమాలోచనలు ప్రారంభించారు. ఇప్పుడు ఆయనకర్తవ్యమేదీ." డా॥ గ్రాహం కృషి ఫలిస్తుందని పాకిస్తాన్ ప్రభుత్వం ఆశలు పెట్టుకొని వున్నదా అని అడిగగా ఆయన మరియొక ప్రయత్నం చేస్తున్నాడని, అది ఫలిస్తుందో, లేదో యికముందు తెలియగల్సి వుందని డా॥ హుస్సేన్ అన్నారు.

20 వేల రూ. కాజేసిన ఫలితం

సికింద్రాబాదు, నవంబరు: 28 సుమారుగా 20 వేల రూపాయిల ప్రభుత్వ ద్రవ్యం అపహరించిన నేరారోపణ మీద హన్మకొండ, భాజీపేట, వరంగల్లు పోస్టుమాస్టరు ముగ్గురిని నిన్నటి దినం సస్పెండుచేసి, పోలీసులకు అప్పగించారు.

నెహ్రూ హెచ్చరిక

(3 వ పేజీ తరువాయి)

ర్ ప్రజాపార్టీ ఎన్నికల్లో పెద్దపెంగల ఈ దక్షపాతం అరికట్టబడుతుందని శ్రీ కృపలానీ భావించడం పరిస్థితుల ఆలోచనగాను, పరిస్థితుల మాటగాను, సమస్యలను పరిష్కరించాలంటే సుశిక్షితమైన పద్ధతిని అనుసరించాలి. అయితే పని నెమ్మదిగా జరుగుతుంది. ఈ నిస్పృహానుంచి తిప్పగోవడానికి కొంతమంది వృత్తిగా, ఏదో చర్చలలో లాగ, వాస్తవిక విషయాలతో సంబంధంలేని మాటలను కొన్ని దొర్లిస్తూ ఉంటారు. సోషలిస్టులు కమ్యూనిస్టులు ప్రజ, ప్రజ అంటూ ఆ ప్రజ ఏదో అసంగతమైనదనట్లు మాట్లాడుతూ ఉంటారు. ఆర్థిక పేత్తులు ఆర్థికవ్యక్తి అంటూ లేనిదాన్ని గూర్చి వ్రాస్తూఉంటారు. వీరంతా మరచిపోతున్న దేమిటంటే ఈ ప్రజ, ఆర్థికవ్యక్తి అంతా మనుష్యులేనన్న విషయం. నామటుకు నేను మనుష్యులను మనుష్యులనుగానే సంభావిస్తూ ఉంటాను.

'భారతదేశం ఎదుర్కోవలసిన సమస్యలు అనేకం ఉన్నాయి. లెక్కకడితే ఈ సమస్యలు 35 కోట్లు. ఎందుచేతనంటే మన జనాభాసంతినూ దృష్టిలో ఉంచుకోవాలి.

మనుష్యుణ్ణిమరచిపోయి ప్రజ, ప్రజ అంటూ, లెక్కలు-లెక్కలూఅంటూ ఎంతో కొట్టుకున్నా లాభంలేదు. ఈ మనుష్యుల అభ్యున్నతికి ఋజుపథకాన్ని సంధించి ప్రజలముందు ఉంచాలి. వారు ఆమోదిస్తే మంచిదే. మరోపార్టీ పథకాన్ని ఆమోదిస్తే అంతకంటేమంచిదే. పనులు వాటంతట అవి జరుగుతాయని చేతులు ముడుచుకు కూర్చోరాదు."

ఈ సమస్య లన్నిటికంటె పెద్దది దేశం ప్రత్యేక విధానాలవల్ల ఏటికోటికీలాగే పద్ధతులవల్ల చూసుకోవడం ముఖ్యంగా దేశంలో మతి జనితమైన ప్రత్యేకవిధానం, రాష్ట్రీ దురభిమానం మొదలైనవి ప్రదీపంగా పనిచేస్తున్నాయి. ముస్లింలీగు పాకిస్తాన్‌కు తరలివెళ్ళడంలో ఉత్తర హిందూస్థానంలో ఆ పీడ వదలిందిగాని వారు దక్షిణాది ముస్లింలీగర్లను వెంటబెట్టుకు పోవడం మరచిపోయారు. ఈ దక్షిణాదిన కొంతమంది తాము ముస్లింలీగర్లమని అనుకోవడమే గాకుండా ఆ విధంగా పనిచెయ్యడంగూడా జరుగుతుంది. ఇది విచిత్రం. వారి తెలివి తేటలు విషయపరిగ్రహణం ఏమైనా యో నాసు అర్థంగావటంలేదు. వీరి ఈ నడతవల్ల భారతదేశంలో ముస్లిం జనసంఘం అంతా అప్రతిష్టపాలైపోతోంది. బూజుపట్టుకు పాతపద్ధతిని పట్టుకు వేళ్లాడడంవల్ల వారికి కలిగే లాభం ఏమీలేదు. దక్షిణాది ముస్లింలీగర్లు ఈ విషయాన్ని గూర్చి బాగా ఆలోచించుకోవాలి. ఉత్తరాదిన హిందూ మతోన్మాదాన్ని అణచాలని ఎంతగా ప్రయత్నిస్తున్నానో అంతగాను ఈ ముస్లిం మతి పిడెను అణచడానికి దక్షిణాదిన గూడా పాటు పడతాను. ఈ అన్ని కారణాల వల్ల కాంగ్రెసు ఎన్నికల్లో గెలవాలని ప్రజలచేత బలపరుపబడాలని కోరుతున్నాను. ప్రజలంతా కాంగ్రెసుకు ఓటు పయ్యాలి. కాంగ్రెసు సందేశం విజయాన్ని పొందాలి. ఈ విధంగా అయినప్పుడే దేశం బాగుపడి ముందుకు పోతుంది. అయితే ఢిల్లీలో ఎన్నికల కమిటీ సమావేశంలో కూర్చొని కాంగ్రెసు బాబితాలను చూచినపుడు నా మనస్సు చాలా కష్టపడింది. అభ్యర్థుల నిర్ణయించేందుకు ఏర్పాటుచేసిన పద్ధతి ఎంతో అసహ్యంగా ఉందో ఈ సందర్భంలో తెలిసివచ్చింది. ఇకముందు ఎప్పుడూ ఆపద్ధతి అనుసరించం. అదీగాక కాంగ్రెసు పునరుజ్జీవింప చేయాల్సిన అవసరంగూడా ఉంది. అది ఎట్లా జరుగుతుందో మాత్రం చెప్పలేను. ఏమైనా కాంగ్రెసును ప్రయోజనకారి అయిన సంస్థగా మార్చితీరాలి. ఎన్నికల కోసమైన పార్టీగా అదిఉండరాదు. ఎన్నికల్లో సమర్థులైన వారిని చిత్తశుద్ధి కలవారిని మాత్రమే నిలపాలని నేను అన్నాను. అందులో అబద్ధం ఏమీ లేదు. తన స్వంతానికి చిత్తశుద్ధిగల వాళ్లం అనుకుంటూన్న ప్రతివాణ్ణి బలపరచడం అసాధ్యం. అయితే ఈ అభ్యర్థుల నిర్ణయంలో కొంతమంది సమర్థులు మరుగున పడిపోయినమాట నిజం. మరి కొంతమంది సమర్థులు స్వతంత్రంగా నిలబడుతున్నారు. వారికి వోటే పెట్టవద్దని కొందరు అంటున్నారు. అది ప్రజాస్వామ్య పద్ధతి గాదు. ఒక వ్యక్తి నా పద్ధతిని అంగీకరించనపుడు అతనితో నేను పోటీచేయకతప్పదు. ప్రజాస్వామ్యంలో సుశిక్షితమైన పార్టీలకు తప్ప వ్యక్తులకు స్థానం లేదు. అల్లా అయినప్పుడే ప్రజాస్వామ్యం పని చేస్తుంది. ఢిల్లీ పార్లమెంటులో సమర్థులు గదాయని 500 మంది ప్రవీణులను తెచ్చి కూర్చోపెడితే ఎవరి ఆలోచన ప్రకారం వారు నడిచి అది ఒక రభసగా పరిణమిస్తుంది. పండితులు, ప్రవీణులు వీరిలో ఒకరి ఒకరికి అంగీకారం అనేది ఎప్పుడూ కన్పించదు.

ఎన్నికలు ఒక సాధనమే కాని ధ్యేయం ఎన్నడూ కాదు. కాంగ్రెసు ఎన్నికల్లో గెలవాలని నేను అభిలషిస్తున్నానంటే అందుకు అనేక కారణాలు ఉన్నాయి. కాంగ్రెసు ఎన్నికల్లో గెలిసే పెద్ద పెద్దపనులుజరుగుతాయి. కాంగ్రెసు గెలవక పిల్ల పిల్ల పార్టీలు పార్లమెంటునూ శాసనసభలను వశం చేసుకొనేపక్షంలో ప్రభుత్వం ఎల్లా ఉంటుంది? కలగూ పులగంగా ఉంటుంది. దానికి స్థిరత్వం ఉండదు. పని జరగాలంటే పెద్ద పార్టీలకు అధిక సంఖ్యాబలం వుండాలి. పనిలో క్రమపద్ధతి ఉండాలి. వ్యవస్థ సక్రమమైనదై ఉండాలి. ఈ అన్నిటికారణాలను పురస్కరించుకొని కాంగ్రెసు గెలవాలని, మీరు కాంగ్రెసును గెలిపించాలని కోరుతున్నాను."

తన ఉపన్యాసాన్ని పండిత నెహ్రూ ముగిస్తూ "జై హింద్" అనే నినాదం చేశారు. ప్రజలను గూడా అల్లా చేయవలసిందనికోరారు. నెహ్రూను వినడానికి వచ్చిన వాలు లక్షలమంది జనమున్నూ ఆయనతో పాటు ముక్తకంఠంతో 'జైహింద్' అని నినాదాన్ని చేశారు. దానితో సభ ముగిసింది.

న్యూఢిల్లీకి రాక

న్యూఢిల్లీ నవంబర్ 28: కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత నెహ్రూ మద్రాసు తిరువాన్మూర్-కొచ్చిన్‌లలో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని నేడు ఢిల్లీ చేరుకున్నారు.

రష్యాలో అమెరికా జోక్యం

—(o)—

విషిన్‌స్కీ ఫిర్యాదుకు సమితి ఎజెండాలో స్థానం

పారిస్, నవంబర్ 27: అమెరికా దురాక్రమణబోర్డోరాంతోబరువు తున్న ప్రచారంవల్ల సోవియట్ అంతరంగిక వ్యవహారాల్లోజోక్యం కలిగించుచుంటున్నదని సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీ ఇటీవల చేసిన ప్రతిపాదనకు నేడు సమితి ఎజెండాలో స్థానం ఇవ్వబడ్డది.

సమితి ప్రస్తుత సమావేశంలోనే దీనిమీద చర్చ జరుగుతుంది. సౌహార్ద్య సంఘం వోటింగు లేకుండానే ప్రతిపాదనను ఆమోదించింది. ఆ అంశంమీద చర్చ జరగాలనే తాము కోరుచున్నట్లు అమెరికా ప్రతినిధి గ్రాస్ ప్రకటించారు.

నగరంలో నామినేషన్ల పరిశీలన

ఆక్షేపణలుగూర్చి సమాధాన మిచ్చుటకు కొందరికి రేపటివరకు వ్యవధి

మదరాసు, నవంబరు 28: మదరాసు నగరంలో చూళై, పెరంబూరు, చాకలపేట నియోజకవర్గాలనుండి అసెంబ్లీకి దాఖలైన నామినేషను పత్రములను రిటర్నింగు ఆఫీసరు అయిన మదరాసు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు పీటర్ గారు యీవాళ పరిశీలనకు తీసుకొని సక్రమ నామినేషన్లను ఆమోదించారు.

చాకలపేటలో నామినేషను దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గుంటూరు నరసింహారావుగారు ప్రభుత్వ సహాయ్యం పొందే కంపెనీ డైరెక్టరుగానుండే కారణమున ఆయన నామినేషను చెల్లనేరదని అభ్యర్థులలో నొకరు ఆక్షేపణ తెలిపారు. ఈ ఆక్షేపణకు సమాధాన మివ్వటానికి రేపటి వరకు వ్యవధి యివ్వబడింది.

చూళైలో నామినేషను దాఖలుచేసిన శ్రీ యస్. యం. దొరైరాజ్, పెరంబూరులో నామినేషను దాఖలు చేసిన మాలిక్‌బాష్టా సాహెబుగార్ల పత్రములలో కూడా కొన్ని లోపాలున్నందున ఆ ఆక్షేపణలకు వారు సమాధానాలు తెలుపుకోటానికి రేపటి వరకు గడువు యిచ్చారు.

చాకలపేటలో 16 అభ్యర్థుల నామినేషనులు పెరంబూరులో 8 మంది నామినేషనులు, చూళైలో 14 గురు నామినేషనులు సక్రమమైనవిగా అంగీకరింపబడ్డాయి.

హార్బరు వెయ్యిదీపాలు, తిరువళ్ళిక్కేణి మైలాపూరు నియోజక వర్గాల రిటర్నింగు ఆఫీసరు అయిన కాంట్రాక్టు కమిషనరుపై 4 నియోజకవర్గాల నుండి అసెంబ్లీకి నామినేషన్లను దాఖలు 65 అభ్యర్థుల చేసినరనియు, ప్రజాప్రతినిధి సభకు 10 మంది అభ్యర్థులయ మొత్తం 208 నామినేషను పత్రాలను యీవాళ పరిశీలించారు. హార్బరు డివిజనులో నామినేషను దాఖలు చేసిన ఆర్. రామనాథన్ చెట్టి (మాజీ మేయరు) గారు రిజర్వుబ్యాంకి డైరెక్టరుగా నుండుటగూర్చి ఆక్షేపణ తెలుపబడింది. ఇందుకు సమాధానం తెలపటానికి 30 వ తేదీ 11 గంటల వరకు వ్యవధి యివ్వబడింది. హార్బరులో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమమైనవిగా ఆమోదింపబడ్డాయి.

వెయ్యిదీపాల నియోజక వర్గంలో నామినేషను దాఖలుచేసిన శ్రీ వెంకటస్వామి నాయుడుగారు మదరాసు గృహనిర్మాణ సహకార సంఘం అధ్యక్షులుగా నుండెడమున్నూ అప్పాఅండ్ కో భాగస్వామిగా నుండుటయున్నూ జేసుదాసన్ ఆక్షేపించాడు. ఈ ఆక్షేపణలకు శ్రీ వెంకటస్వామి నాయుడుగారు సమాధానం తెలుపుతూ తాను అప్పాకంపెనీ భాగస్వామిగా లేదన్నారు. మొదటి ఆక్షేపణను కమిషనరుగారే నిరాకరించి శ్రీ నాయుడుగారి నామినేషను అంగీకరించారు.

తిరువళ్ళిక్కేణిలో శ్రీ ఏకాంబరం నామినేషను విషయంలో వచ్చిన ఆక్షేపణకు అతడు సమాధానం తెలుపుకోటానికి యీనాటి 4 గంటలవరకు వ్యవధి యివ్వబడింది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఏ. యం. సంబంధం, సోషలిస్టు అభ్యర్థి శ్రీ కే. జగదీశన్ గార్ల యడల తెలుపబడిన ఆక్షేపణలు త్రోసివేయ బడ్డాయి. తిరువళ్ళిక్కేణిలో 14 అభ్యర్థుల నామినేషన్లు వెయ్యిదీపాలలో 21 మంది నామినేషన్లు మైలాపూరులో 15 నామినేషన్లు సక్రమమైనవిగా ఆమోదింపబడ్డాయి.

హైద్రాబాద్ గ్రామంలో 'భూతాల' ప్రమాదం

హైదరాబాదు, నవంబర్ 27: అప్పర్కృష్ణా నీటిపథకం చేపట్టలో కాని లింగంపల్లి యండలి ఒక యింటిలో కాపురముంటున్న ఒక కుటుంబీకులు దాదాపు వారం, పదిహేను రోజుల నుంచి మానసికంగా నానా యాతనలపాలై అవస్థ పడుతున్నారు. తరచు ఆ యింటిలో ఎక్కడ నుందో కాని పెద్ద పెద్ద రాళ్లు విసురుతూ వచ్చిపడడమూ బల్లలూ, మేజాలూ వగైరా సామగ్రి బద్దలవడమూ, ఉన్నది ఉన్నట్టుండి బట్టాపాత్రా గభిమని తగులబడి పోవడమూ ఇత్యాదులైన వింత చర్యలు జరుగుతూ వున్నట్టు అయింటి యజమాని అజాక్‌జోరీ (వరంగల్లు దేశముఖ్) చెప్పాడు. భూతినూంత్రికుల చేత మంత్రతంత్రాలు జరిపించారు. బహుశా అందువల్లనే అయియండ వచ్చు—మధ్యలో కొన్నాళ్ళు ఈ అభూతపూర్వ చర్యలు ఆగిపోయాయి. కాని, యిప్పుడు కొత్తిగోరణి ఒకటి ప్రారంభమయింది. ఆ యింటిలోని రెండు గదులనుంచి. అయింటి ఆవరణలోని ఒక చెట్టునుంచీ అహోరాత్రాలూ అడపాదడపా వింతిగొంతులు వినిపిస్తూ వుంటాయి. ఏదో దయ్యం వానిలో ఆవహించి తెలుగులోనూ, ఉర్దూలోనూ నానా తిట్లూ, శాపనార్థాలూ కురిపిస్తూ వుంటుంది. ఎవరైనా కర్మం వాలక, వాటిని తిట్టకోలేక, బదులు తిట్లకు దిగితే చాలు ఒకటికి పదింతలు తిట్ల వర్షం కురిపిస్తుంది. విచిత్రమేమిటంటే — ఆడ, మొగ ఇద్దరి గొంతుకలు అందులో గొంచిస్తుంటాయి. ఈఆగడమేమిటో, దీని అంతేమిటో చూద్దామని పోలీసు కానిస్టేబుల్ పెట్టి చూచారు కాని ఏమీ లాభం లేకపోయింది. ఈ గల్లంతు చూడడానికి అనుక్షణమూ అయింటికి విపరీతంగా జనంవూగుతున్నారు. సంస్థాన మంత్రులుకూడా స్వయంగా వెళ్లి యీ వింతలు కండ్లారా చూచారు. మరొక్కచోటికి మారుదామంటే, అక్కడికిమాత్రం యీ పిశాచాలు వెంట తగలవని నమ్మకమేమిటని ఆ యింటివారు, మనస్సులో గుబులు గుబులుతోనే, కాలక్షేపం చేసుకుంటూ వస్తున్నారు. ఈ ఆగడాన్ని ఆపి, ఆ యింటివారిని నెమ్మదిపరచడానికి అధికారవర్గాలనుంచి యిద్దరు ఆరితేరిన భూతి మాంత్రికులను నియమించడమైంది.

పట్టపగలు ఖూనీ

కడప నవంబరు 27: పులివెందుల తాలూకాలోని కృష్ణమ్మగారి పలిగ్రామంలో పోచమరెడ్డి కొండారెడ్డి అనేవ్యక్తిని యీ 21వ పట్టపగలు కొందరు వ్యక్తులు కలసి చిత్రవధ చేసినట్లు అధికారులవల్ల తెలుస్తున్నది. ఆ గ్రామంలో ఏదో కక్షులున్నాయనీ వీటి మూలంగానే యీతని హత్య జరిగిందని తెలుస్తున్నది. పోలీసు దర్యాప్తులు జరుగుతున్నాయి. స్వ.వి.

నెల్లూరు జిల్లాలో నామినేషన్ల పరిశీలన

మదరాసు, నవంబరు 28: నెల్లూరు జిల్లా నియోజక వర్గాలలో అసెంబ్లీకిని, పార్లమెంటుకును దాఖలైన నామినేషను పత్రాలను రిటర్నింగు ఆఫీసరు ఈ దినం పరిశీలించారు. గుడూరులో కాంగ్రెసు అభ్యర్థిగా నామినేషను దాఖలు చేసిన శ్రీ పి. గోపాలకృష్ణారెడ్డి గారు గ్రామ మునసబు అయియున్నారని యింకొ పదవిని విరమించలేదని శ్రీ లింగారెడ్డి వెంకటరెడ్డిగారు ఆక్షేపణ తెలిపారు. ఈ ఆక్షేపణకు సమాధానం తెలుపుకోటానికి 30 వ తేదీ వరకు ఆయనకు గడువు యివ్వబడింది. ఈ నియోజక వర్గంలో 6 గురి నామినేషన్లు సక్రమమైనవిగా అంగీకరింపబడ్డాయి. నెలూరు నియోజక వర్గంలో నామినేషను దాఖలు చేసిన ఆర్. దేవదాసయ్యం భార్య క్రైస్తవస్త్రీ అయివున్నందున ఆతడు షెడ్యూలు జాతికి చెందినవాడు కాడని ఆక్షేపింపబడింది.

ఇతడు కూడా సమాధానం తెలుపడానికి 30 వరకు వ్యవధి యివ్వబడింది. ఈ నియోజక వర్గంలో 10 మంది నామినేషను సక్రమమయినవిగా ఆమోదింపబడ్డాయి. వెంకటగిరిలో నామినేషను వేసిన పాదులూటి వెంకటస్వామిరెడ్డి గవర్నమెంటు కంట్రాక్టరు అని తెలుపబడ్డ ఆక్షేపణను రిటర్నింగు ఆఫీసరు త్రోసివేశారు. ఈ నియోజకవర్గంలో 6 గురు నామినేషన్లు సక్రమమని అంగీకరింపబడ్డాయి. రాపూరులో 12 గురు నామినేషన్లుకూడా అంగీకరింపబడ్డాయి. పై నామినేషన్లన్నీ అసెంబ్లీకి సంబంధించినవి. ప్రజాప్రతినిధి సభకు నెల్లూరు ఉత్తరంనుండి 4 గురి నామినేషన్లు, దక్షిణ నెల్లూరునుండి 10 మంది నామినేషన్లు సక్రమమైనవిగా ప్రకటింపబడింది.

అల్లం లక్ష్మయ్యగారి దరఖాస్తు త్రోసివేత

విజయనగరం-విశాఖపట్నం పార్లమెంటు సీట్ల రిటర్నింగ్ ఆఫీసరు వి. కె. రావుగారు విశాఖపట్టణం పార్లమెంటు షెడ్యూల్డుట్రైబ్స్ రిజర్వుడు సీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన అల్లం లక్ష్మయ్యగారి నామినేషన్ త్రోసివేశారు.

వీస్టు అభ్యర్థి శ్రీ కే. జగదీశన్ గార్ల యడల తెలుపబడిన ఆక్షేపణలు త్రోసివేయ బడ్డాయి. తిరువళ్ళిక్కేణిలో 14 అభ్యర్థుల నామినేషన్లు వెయ్యిదీపాలలో 21 మంది నామినేషన్లు మైలాపూరులో 15 నామినేషన్లు సక్రమమైనవిగా ఆమోదింపబడ్డాయి.

నోటీసు

సర్వరావుపేట డి॥ముం॥ కోర్టులో
O. S. 57/1951

వాదులు: మిరియాల వెంకటేశ్వర్లు and company partners.
1. మిరియాల వెంకటేశ్వర్లు.
2. డి॥వో కుబ్బారావు.
ప్రతివాదులు: శ్రీ దుర్గా Groundnut oil works partners.
1. మల్లారెడ్డి చినరామయ్య, తాడేపల్లిగూడెం.
2. N. వెంకటరత్నంగార్లకు, యర్రమల్లు.

ఈ దావాలో ప్రతివాదులకు దావా నోటీసు Substituted service ద్వారాను, పేపరు, పబ్లికేషన్‌కున్న 6—12—1951 తేదికి వాయిదా వేసినారు. వాయిదా రోజు వుదయము 11 గంటలకు హాజరుకాని యెడల యక్పార్టీచెప్పి పరోక్షమందు తీర్మానింతు రని తెలుపడమయినది.

బొడ్డుచెర్ల వెంకటహనుమంతరావు, బి. ఏ., వాదుల తరఫు వకీలు, 12-11-51. నరసారావుపేట.

దక్షిణ రైల్వే

బెజవాడలో సరుకులు చేరవేయుట

1952-వ సం॥ జనవరి 1 మొదలు 1952-వ సం॥ డిశంబరు 31 వరకు బెజవాడస్టేషను ((బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్ గుడ్సు షెడ్లు) నద్ద సరుకులు ఎక్కించుటకు, దింపుటకు, చేరవేయుటకు సీలువేసిన టెండర్లు రీజినల్ ట్రాఫిక్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, రాయపురం, గారిచే 1951వ సం॥ డిశంబరు 13 గురువారం మధ్యాహ్నము 12 గంటలవరకు తీసికొనబడును. టెండర్లు వారిచే గాని వారి ప్రతినిధిచే గాని వారి ఆఫీసులో 1951-వ సం. డిశంబరు 14-వ తేదీన తెరువబడును. ప్రతి టెండరుతోను, టెండరు డిపాజ

క్రీడా రంగం

సలార్‌జంగ్ క్రికెటు టూర్నమెంటు

హైదరాబాద్, నవంబరు 27: సలార్‌జంగ్ క్రికెటు టూర్నమెంటువందు నేడు నిజాం కాలేజ్ గ్రీన్‌జట్టు మద్రాసు ఆలియా జట్టును ఓడించారు. ఆలియా జట్టుముందు బాటింగుచేసి అందరు అవుటయి మొత్తం 208 పరుగులు చేశారు. భాదరాలీ 80 పరుగులు చేశారు. నిజాం కాలేజీజట్టు 6 వికెట్ల నష్టమునకు 219 పరుగులు చేసి గెలుపొందారు. కదీరుద్దీన్ 50, ఖమరుద్దీన్ 50 (అవుటు కాలేదు) ఖలీల్ 47, రెక్స్‌ధామస్ 25 (అవుటు కాలేదు) పరుగులు చేశారు.

మొయిన్‌ఉద్దౌలా క్రికెటు టూర్నమెంటు

హైదరాబాదు, నవంబరు 27: మొయిన్ ఉద్దౌలాగోల్డు కప్ క్రికెటు టూర్నమెంటు నందు నేడు కాలేజీల జట్టునకు, సికంద్రాబాదు జట్టునకు ఆట ప్రారంభమైనది. కాలేజీ జట్టు ముందు బాటింగు చేయుట మారంభించి జంతా అడి 8 వికెట్ల నష్టమునకు 808 పరుగులు చేశారు. రామకృష్ణ 76 మసూదాలీ ఖాన్ 80 (అవుటు కాలేదు) పరుగులు చేశారు. వసీరాలీఖాన్ 120 పరుగులు చేశాడు. భూపతి 110 పరుగులకు 3 వికెట్లు. కె. ఆర్. పటేల్ 56 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నారు.

హైదరాబాద్ హాకీ

హైదరాబాదు, నవంబర్ 27: భూపాల్ బహదూర్ అహమ్మద్ నవాజ్‌జంగ్ హాకీ టూర్నమెంటు నందు నేడు సెంట్రల్ పోలీసు జట్టు రెడ్డిహాస్టల్ జట్టును 8-0 గోలులు చేసి ఓడించారు.

ఫిలిం నటుల ఫుట్ బాల్

బొంబాయి, నవంబరు 27: నేడు కూపరేజ్ ఆటస్థలంలో ఫిలిం నటుల ఫుట్‌బాల్ పోటీ జరిగింది. ఈ ఆట చూచుటకు కొన్ని వేలమందివచ్చారు. ఈ ధనం విరాళంగా యివ్వబడుతుంది. ఫిలింనటులు రైనింగ్ స్టార్సు, షైనింగ్ స్టార్స అని రెండు జట్టులుగా విడివడి ఆడిన యీ ఆట ఉభయపక్షాలు చెరి రెండు గోలులు చేయటంవల్ల 'డ్రా' అయినది. డేవిడ్ ఆట సమితు చెప్పాడు. ఆట అనంతరం వర్గీస్ అధ్యక్షతన జరిగిన సభలో బొంబాయి గవర్నరు బహుమతులు పంచిపెట్టారు. రైనింగ్ స్టార్సులో యీ కిందివారు ఆడారు. ప్రాణ్, అరిఫ్, సజ్జాద్, అమర్ జాఫ్, దురాని, ఓమ్‌ప్రకాష్; జాజ్‌కపూర్, ఆర్. సి. సింగ్, దిలీప్ కుమార్, కుమార్, హరిశివదాసని. షైనింగ్ స్టార్సులో యీ కిందివారు ఆడారు. నవాజ్, అన్వార్, ఆగా, జైరాజ్, రెరజక్, మంజు, రణధీర్, మారుతి, అక్తార్, ఓమర్‌దిరాజ్, సురేష్.

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక సచిత్రవార, భారతీయపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూసుబండ్లు కావలెను.

1. పామిడి (అనంతపురంజిల్లా)
2. చేటపాలెం, చీరాలపేరాలు } గుంటూరుజిల్లా.

మేనేజరు ఆంధ్రపత్రిక.

బి. సి. ఎం.
ఎలాస్టిక్



వత్తులను వాడండి
పొదుపుగలవి
బాగా పనిచేయును
తయారు చేసినది :-
జెంగుళూరు కెమికల్ అండ్ హాస్యుఫాక్చరింగ్, కం లి.
మల్లేశ్వరం, బెంగుళూరు

నిజమైన స్విస్ వాచీలు
ఒక్కొక్కటి 10 రూపాయలు

No. 81 Size 10½
4 జాయిల్స్ క్రోమ్ పు 10 సంవత్సరాల హామీ
.. సెండర్ వెర్షన్ రు 20 రోల్డ్‌గోల్డు రు 22
15 జాయిల్స్ హాన్ రు 60 రోల్డ్‌గోల్డు రు 70



No 82 Size 6½
5 జాయిల్స్ క్రోమ్ రు 35 రోల్డ్‌గోల్డు రు 45
జాయిల్ రోల్డ్‌గోల్డు రు 45 సర్టిఫికేట్ రు 45

for Gents & Ladies
No 83 Size 6½
5 జాయిల్స్ క్రోమ్ రు 22 రోల్డ్‌గోల్డు రు 25
15 .. క్రోమ్ రు 40 రోల్డ్‌గోల్డు రు 45
జర్మన్ సిల్వర్ వాచ్ రు 12 సర్టిఫికేట్ రు 16



51 మాదిరిగోల్డుకాపీలు రు 5 సర్టిఫికేట్ రు
పోస్టేజి పార్సిలు రు 1/- అదనం
FREE INDIA WATCH Co.
POST BAG No 6724, CALCUTTA 7.

ఉయ్యూరులో ఎరువుల తయారీ ఫ్యాక్టరీ

వి. రామకృష్ణగారి అభిభాషణ

విజయవాడ, నవంబరు 27: నాలుగు నెలలపాటు పాశ్చాత్య దేశాలలో పర్యటించి క్రిందటివారం స్వదేశానికి తిరిగి వచ్చిన వెలగపూడి రామకృష్ణగారు యిక్కడి ఒక ప్రసంగం సందర్భంలో ఉయ్యూరులో ఎరువులు తయారుచేసే ఫ్యాక్టరీ ఒకటి స్థాపితం కావలసివున్నదని వెల్లడించారు. ఈ ఫ్యాక్టరీ జయప్రదం చేయటంలో ప్రజలు సహకారాన్ని అర్థించారు.

పాశ్చాత్య దేశాలలో తాను పొందిన అనుభవాలను వివరిస్తూ, ఆ దేశాలతో పోల్చితే భారతదేశానికి హెచ్చు సహజసంపద వున్నట్లు వ్యక్తమైనదన్నారు. అయినప్పటికీ ఈ దేశంలో జీవనప్రమాణం చాలా తగ్గివున్నదనీ, దీనిని అభివృద్ధి చేయుటకూ, దేశంలోని పారిశ్రామికాభివృద్ధి పూనుకోవటమే నేటి తరుణ కర్తవ్యాలుగా రామకృష్ణగారు పేర్కొన్నారు.

పారిశ్రామిక సంస్థల యజమానులతో కార్మికులు సహకరించి, వుత్పత్తిని అధికంచేసే దశలో తిండిబట్టల కరువు తగ్గించవలసిందిగా అర్థించారు. ఆహారోత్పత్తి అధికం చేయాలంటే ముఖ్యంగా కావలసిన నీరు, ఎరువులు మన దేశంలో చాలినంతలేవని చెప్పుతూ, వుయ్యూరులో ఎరువులఫ్యాక్టరీ విషయం వల్లడించారు.

ఈ ఏడు వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీకింద దాదాపు 8 వేల ఎకరాలలో చెరుకు వేశారని, మునుపటి కంటె ఇది రెట్టింపుపంట అవుతుందని, ఫ్యాక్టరీ కమిషను వంకటయ్యగారు, వలగలపూడి రామకృష్ణదంపతుల గౌరవార్థం ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వల్లడించారు.

సమావేశానికి నూపురం టెండింగ్ ఇంజనీర్ (ఎలెక్ట్రిసిటీ) శ్రీ పప్పు, ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావు, ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ (ప్రజారోగ్యం) శ్రీ టి. మల్లారెడ్డి, స్థానికసంస్థల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటాద్రి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. జె. సి. సింటో, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ జమ్మి కృష్ణమూర్తి, శ్రీ ఆసుసుమిల్లి గోపాలకృష్ణయ్య, చిల్లపల్లి రాజా ఇంకా అనేకులు వచ్చారు. శ్రీజయరాంనాయుడు, అందరకూ స్వాగతంచెప్పారు. నూపురం టెండింగ్ ఇంజనీర్ శ్రీ వేపా కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు.

శ్రీ రామకృష్ణ, సన్మానానికి కృతజ్ఞతతెల్పుతూ, ఇంతి పంచదారను ఈ ఫ్యాక్టరీ ఎలా ఉత్పత్తి చేస్తున్నదో తెల్పమని ప్రభుత్వం ఒక తాఖీదు పంపిందని, దానికి పనివారు, ఉద్యోగులు చూపుతున్న శ్రద్ధయేనని సమాధానమివ్వటమే తమ భాగ్యతగా భావిస్తున్నామని అన్నారు. శ్రీ యం. కాశీ చౌదరిగూడా మాట్లాడారు.

డిటినూ అభ్యర్థులకు ప్రత్యేక సౌకర్యాలు

హైదరాబాదు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 26: రామన్న ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలువదలచు కొన్న డిటినూలపై పోలింగునాటి వరకూ వారానికి కనీసం రెండుసార్లయినా తమ ఎన్నికల ఏజెంట్లతో మాట్లాడడానికి అనుమతి యివ్వబడుతుందని ఇవాళ అధికారిశాఖ ప్రకటింపబడింది. వారు తమ యిష్టం వచ్చిన ఏజెంట్లను నియమించుకోవడానికి తగిన సౌకర్యాలుకూడ వారికి కల్పింపబడతాయి.

న్యాయమూర్తిపై రజ్వీ ఆరోపణ

సికిందరాబాదు, నవంబరు 26:— మాజీ మంత్రులకేసు ముద్దాయి యైన కాశీం రజ్వీ ప్రత్యేక న్యాయమూర్తి కుమారయ్యగారినుంచి తన కేసు మరొకరికి బదిలీ చేయవలసిందిగా తాను పెట్టుకొన్న అర్జీపై హైదరాబాదు హైకోర్టు జడిజ్ కెంచిహారి యెదుట నేటిదినం తనకు తాను వాదిస్తూ, నిముసనిముసానికి ఉత్తరువులు మారుస్తూ వుండడం ఆ న్యాయమూర్తికి అలవాటైపోయిందని ఆరోపణ చేశారు. ఈ రోజున వేసిన ఉత్తరువు మరొకరోజుకే అయిన మార్చివేస్తూ వుంటారని రజ్వీ చెప్పాడు. ఇందుకు అనేక గట్టి నిదర్శనాలుకూడా ఆయన పేర్కొన్నాడు.

'హైదరాబాద్ హౌస్' అమ్మివేత

బొంబాయి, నవంబరు 26: నేపియన్ సీ రోడ్డులోనున్న 'హైదరాబాదు హౌస్'లో కొంతభాగాన్ని అమ్మివేయడానికి హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించింది. హౌస్ నందు ఏనుగుకథ సుహాగాలాల ప్రాసాదాలకు ఇరుగు నిలయం.

ఈ 'హైదరాబాద్ హౌస్' ఇది వరలో నిజాంగారి సొంత ఆస్తిగా వుండేది. కాని, యిప్పటికి ప్రభుత్వ పరమయింది.

దీని కొనుగోలుకు చెల్లి చేయలేనే ఒక మంచి బేరగాళ్ళే దొరకడానికి గట్టిగా యత్నిస్తున్నారని, ఇవాళ నెక్కడికి వచ్చిన ప్రయత్నం హైదరాబాదు ప్రభుత్వాన్ని సంప్రదించి వివరాలు జయిక్ యూస్టింగ్ గారు చెప్పారు.

"నాలుగేళ్లలో ఇంతకంటే ఎక్కువను ఏదేశమూ సాధించి వుండలేదు"

కాంగ్రెస్ కార్యవిధానాలను విమర్శిస్తున్నవారికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని సమాధానం

"స్వాతంత్ర్యం లభించినాక, ఒక్కొక్క దేశం అభివృద్ధి చెందటానికి ఆ నాటి సంవత్సరాలు పట్టింది. సోవియట్ రష్యా వాలు నాలుగేళ్లలో నే అభివృద్ధి చెందలేదు. ఇంకా పంచవర్ష ప్రణాళికలద్వారా వాటు అభివృద్ధి చేసుకుంటూనే ఉన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం వాలు నాలుగేళ్లలో మహా చేయలేదని విమర్శించేవారు ఈ విషయం గమనించాలి" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి తమ నియోజకవర్గంలో చేసిన పర్యటన సమావేశాల్లో అన్నారు.

గతివారంలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణ, శ్రీ మతి రాజ్యంసిన్హా అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంలో—పామిడి, అనంతపురం, కార్వేల, నాయనపల్లి, జలాల్‌పురం, బండమీదపల్లి, పింగనమల, పెద్దవడుగూరు, దిమ్మసుడి, తెలికి, మేడిమానుపల్లి, తిరిమెల, చిట్టూరు, ఇల్లూరు, కందుకూరు గ్రామాల్లో బహిరంగసభలు జరిపి కాంగ్రెసుకి అంతా ఓటివ్వాలని ప్రజల్ని అర్థించారు.

శ్రీమతి రాజ్యం, దేశంలో అన్ని పార్టీలకంటే, ఒక్క కాంగ్రెసు మాత్రమే స్త్రీల శ్రేయస్సును కృషి చేసే సంస్థఅని, కాంగ్రెసుమాత్రమే చాలామంది స్త్రీ అభ్యర్థుల్ని ఎన్నికల్లో నిలబెట్టుతున్నదని — త్వరలో స్త్రీలకు మేలు కలగజేసే హిందూకోడ్ బిల్ వస్తుందని అన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ, యితర పార్టీలవైఖరులను విమర్శించారు.

సోషలిస్టుపార్టీ ఎన్నికల ప్రచారం

రాజమండ్రికి మ॥ లోహియా రాక

కాంగ్రెసుచేత వచ్చిన సంస్థ అనీ, దానిని అధికారంలోనుండి తొలగించాలనీ యీ 26 రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో డా॥ రామ్‌మనోహర్‌లోహియా అన్నారు. ఆంధ్ర సోషలిస్టుపార్టీ ప్రముఖుడు సుబ్బూర అన్న పూర్ణయ్యగారు వంటరాగా డా॥ లోహియా పెద్దాపురం, భవళేశ్వరం గ్రామాలలో పర్యటించారు.

శ్రీ కాకుళం

డా॥ లోహియా ఈ 25 వుదయం మెయిల్‌లో వచ్చారు. ఎస్. వి. ఎస్. ఎల్. సాంబశివరావు, యర్రమిల్లి రాజశేఖరరావు, కంరుకూరి నారాయణగారు వీరికి పూలమాలలు వేశారు. నాటి వుదయంనుండీ ఆ ప్రాంతాలలో విపరీతమైన వర్షం కురుస్తున్న కారణం చేత ఈ జిల్లాలో తమ పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకొన్నారు.

కృపలానీ పర్యటన

ధర్మవరం

కృపలానీ, ప్రకాశంగారు యీ 25 వుదయం వింకటేశ్వర టాకీసులో ఏర్పాటైన సభలో ప్రసంగించారు. సభకు కె. ఎస్. రాఘవాచార్యులుగారు అధ్యక్షత వహించారు. ప్రజాపార్టీ తరపున కృపలానీగారికి స్వాగతపత్రం సమర్పింపబడింది. పూర్వమెప్పుడో చేసిన సేవనుపట్టి యిప్పుడా సభ్యత్వపత్రంలో అంతిళాఘింద నక్కర్లేదని కృపలానీ గారు తమ సమాధానంలో చెప్పారు. అలాగే కాంగ్రెసుసంస్థ విషయంలో కూడా ప్రస్తుత స్థితిని గమనించమని హెచ్చరిస్తూ దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ వివరించారు. వీరు యింగ్లీషులో చెప్పిన వుపన్యాసాన్ని పి. రామాచార్యులు గారు అనువదించారు. ప్రకాశంగారు ప్రసంగిస్తూ బిటిష్‌హయాంలో విద్య తక్కువగా వున్నదనుకొన్నాము. కానీ, నేడు కూడు, గుడ్డకూడా కరువైనాయన్నారు. ప్రజాపార్టీ ఆశయాలను వివరించారు. పార్టీ ప్రచారనిధికి సభికులు రు 448/-లు విరాళమిచ్చారు. పూలమాలలు, పవ్వాపత్రమూ వేలం వేయగా రు. 65/-కు అమ్ముడైనాయి.

అనంతపురం

కృపలానీ ప్రకాశంగార్లు యిక్కడికు యీ 25 సాయంకాలం వచ్చారు. కె.ఎస్. రాఘవాచార్యులుగారు కృపలానీని సభికులకు పరిచయం చేశారు. అహింసాయుతి విప్లవాన్ని నేవలమే తెలు అశియుమైనట్లు కృపలానీగారు ప్రసంగించారు. పార్టీనిధికి రు 500/- దాకా విరాళాలువచ్చాయి.

ప్రజాపార్టీ అభ్యర్థి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి కలసి పనిచేస్తే బాగుండదని ఒక విలేఖరి సూచించినదానికి సిద్ధాంతాలలో కొదేం, సుస్థిరమైనదనీ అనే వాదం కాదని కృపలానీ సమాధానం యిచ్చారు.

ఉపాధ్యాయ సీయోజకవర్గం

అనంతపురం, నవంబరు 24: మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ వుపాధ్యాయ నియోజకవర్గంనుంచి స్థానిక బోర్డు స్కూలుల్లో కొండ్ల బాధ్యతగల కె. పాలయ్యగారిచేత పోటీ చేయించాలని ఆ నియోజకవర్గ వుపాధ్యాయుల సంఘంవారు జి. సుందర రామయ్యగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు. వి. వి. పద్మనాభయ్య మూర్తిగారివందనాలతో సభముగిసింది.

కాంగ్రెసునుండి రాజీనామాలు

గరగపర్తు వాస్తవ్యులు నంబూరి వెంకట్రాయ శరరావుగారు తమ కాంగ్రెసు సభ్యత్వాలన్నిటికీ రాజీనామాలయిచ్చారు.

నరసాపురం తాలూకాకు చెందిన కలిదిండి బంగారాజుగారు కాంగ్రెసులో తమకుగల అన్ని పదవులకు రాజీనామాయిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులు పి. కోటయ్య నాయుడుగారు (కంభం) కాంగ్రెసునుండి రాజీనామా చేశారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గసభ్యులు పరుచూరు సుబ్బయ్యగారు కాంగ్రెసులో తమసభ్యత్వాలన్నిటికీ రాజీనామా ఇచ్చారు.

శివమూర్తిస్వామి రాజీనామా

హైదరాబాదు, నవంబరు 26:— రాయచూరం జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శివమూర్తి స్వామిగారు తమ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చివారు. కుష్టగీ నియోజకవర్గంనుంచి ప్రజాసభకు అధికారకాంగ్రెసు అభ్యర్థియైన మాధవరావు అన్వారీగారికి పోటీగా నిలుస్తున్నారు కూడాను.

కాంగ్రెసునుంచి తమ రాజీనామాకు కారణాలు వివరిస్తూ, కాంగ్రెసువారి అభ్యర్థుల నిర్ణయం తమకూ, తమ అనుచరులకూ పెద్ద ఆశ్చర్యం కలిగించినట్లు స్వామిజీ చెప్పారు.

స్వామిగారు సంస్థానంలోని లింగాయతులందరికీ మతిగురువు.

బెల్లంకొండలో రైతుకూలీ ప్రజాపార్టీ అభ్యర్థి

గుంటూరు, నవంబరు 27: బెల్లంకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుకూలీ ప్రజాపార్టీ కామ బండారు వందనంగారు తమ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించుకొన్నారు.

కౌన్సిల్ ఓటర్ల జాబితాల ప్రకటన

ఏలూరు, 25: నవంబరుమద్రాసులెజిస్లేటివు కౌన్సిల్‌కు పశ్చిమ గోదావరి కృష్ణా- గుంటూరుజిల్లాల స్థానిక సంస్థల నియోజకవర్గపు వోటర్లజాబితా ఈ 21వ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు గారిచే ప్రకటింపబడింది. ఈ జాబితాకు అభ్యంతరములు వగైరా డిసెంబరు 13వ తేదీ వరకూ అంగీకరింపబడునవీ, రిజైజింగ్ అథారిటీ డిసెంబరు 15 తేదీని 11 గంటలకు జిల్లాకలెక్టరు కార్యాలయంలో సమావేశ మౌతుందనీ తెలుస్తున్నది. స్వ. వి.

ఛత్రపురంలో సమూనా ఎన్నికలు

బరంపురం, నవంబర్ 14: ఈ వుదయం ఛత్రపురంలో జిల్లాకలెక్టర్ డివిజనల్ ఆఫీసర్ల సహాయంతో "సమూనా ఎన్నికలు"లను నడిపించారు. ఎసెంబ్లీకి, పార్లమెంటుకు కూడా ఎన్నికలు జరిగాయి. స్వ. వి.

త్రాగిన నేరానికి శిక్షలు

జగ్గయ్యపేట, నవంబరు 26: త్రాగిన నేరానికి యమ్. మోదయ్యకు రు. 50/, కె. గోపాలరెడ్డికి రు. 40/- జి. తిరుపతయ్య, కె. వి. కృష్ణయ్యలకు రు. 30/- చొ॥, వి. గురవయ్య, సి. హెచ్. వీరయ్యలకు రు. 25/- చొ॥ గారపాటి లక్ష్మయ్య, మానుపాటి పిచ్చాడు, యేసు గుల నీరయ్యలకు రు. 20/- చొ॥ స్థానిక మేజిస్ట్రేటు కోర్టువారు జుల్మానాలు విధించారు.

శిష్ట్లా వెంకటరావుగారికి బొంబాయిఆంధ్రవిద్యార్థులజోహార్లు

బొంబాయి, నవంబరు 25: బొంబాయి ఆంధ్ర విద్యార్థులు వి. వి. ఎస్. పాత్రుడుగారి అధ్యక్షతను సమావేశమై నగర ప్రముఖ ఆంధ్రులు, మాజీ ఆంధ్ర మహాసభాధ్యక్షుడైన వెంకటరావుగారి అకాలమరణమునకు సంతాపం ప్రకటించారు. పాత్రుడుగారు ప్రసంగిస్తూ వితరణశీలులు పరోపకారశీలురు పరాయణులు, బొంబాయి ఆంధ్రులకు శిష్ట్లాగారి మృతివల్ల కలిగిన నష్టాన్ని వివరిస్తూ పాత్రుడు, పి. మధుసూదనబాబు ప్రభృతులు ప్రసంగించారు.

మధ్యఅమెరికా దీవుల్లో స్థానిక స్థావరాలు

వాషింగ్టన్, నవంబరు 27: మధ్య అమెరికా దీవుల్లో కమ్యూనిస్టులు దీని భావములయిన దాడులకు శిక్షణలో అమెరికా స్థానిక సాధనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆరుగురు దేశాలకు ఈ విషయమై నిన్న నే ఒప్పందం జరిగింది. ఈ సాధనాలు సంఘంగా నేడు కొలంబియా ప్రత్యేకించి ఇవ్వబడినవి.

రేడియో

నవంబరు 30 శుక్రవారం

నిజయు బాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8 అంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు వారిప్రదేశపు భాషతోడ కూరగాయలతోటి పెంచుట విద్యార్థుల ప్రసంగములు సంగీత పాఠము 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు రోగములకు స్వస్థి వ్యాధులమీద ప్రసంగం ఎం, ప్రకాశరావు హిందీ పాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు వృత్తి రేడియో మెకానిక్ ప్రసంగం పాటకరహంసలు కాలేజి అగ్రగణ్యులు. నడచుదవ్వరు పైకిలు తొక్కునప్పుడు ప్రసంగం.

సా॥ 5-30 వేగంటిపాఠం రాజరత్నం నాదస్వరం 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) ఎ. పి. కోమల 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగుకవులు లోక పరిణామ సందర్శిమ్మన ప్రసంగం బి. రాజలక్ష్మి రారాకుమార నలుగురుపాట విశేషాలు ప్రకటనలు దరకు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం కోరువకి రూపకము 7-30 సంగీత కచేరి 7-45 మన కర్తవ్యాలు సినిమాలు గోపీ పాడినవారు ఎం. అన్నపూర్ణయ్య ఎ. రవీంద్రనాథ్ 8 వరకులోపున కథా కాలక్షేపం లంక వెంకటసుబ్బయ్య భాగవతార్ 9 అంగ్లమున వా॥ 9-15 అవరూపకీర్తన విలయ విద్వాంసుడు 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 పి. ఎస్. రాజేశ్వరి 8 అంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళా మండలి తమిళమున 1-30 గీతమంజరి (బి) 1-30 తగిమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (బి) 2-10 (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 పైలాం పి. ఎస్. పాండినాయకం 5-45 ఆర్. ఆత్మీ 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 మహారాజపురం సంతానం 7 పిలిం సంగీతం (బి) 7-30 పరవరాలి 7-45 జంత్ర సమ్మేళనం 8 గానమాలిక (బి) 8-15 ఎం పి పార్థసారథి వీణ 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లమున ప్రసంగం 9-30 (బి) వరకు 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) 7-30 (బి) వరకు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (బి) 1-30 అంగ్లమున వా॥ 1-30 అంగ్లమున వా॥ 1-40 పిలిం సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 వదులిక్క విలయ విద్వాంసుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 (ఎ) వరకు 6-20 ఎస్. శేషవేణువు (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కన్నడ ప్రసంగం 7-45 (ఎ) వరకు 8 తమిళమున నాటక 8-15 (ఎ) వరకు 9-30 (లోకటకోరిన పాటలు (బి) 10 అన్నమాచార్యుల కీర్తనలు మర్ల సూర్యనారాయణ మూర్తి 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 శాస్త్రీయ సంగీతం 7-50 పాడంగి (బి) 8 అంగ్లమున వా॥ 8-15 ఎం. ఎం. మీనాక్షి 8-30 గులాం మహమ్మద్ 8 45 బలరామ.

మ॥ 12-30 ఫిల్మిగానే (బి) 1 తుమ్రియా (బి) 1-10 సంగీతమాద (బి) 1-20 వేణువు (బి) 1-30 అంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 శాస్త్రీయ సంగీతం 6-45 గ్రామసీమ రెండు గీతాలు (బి) విశేషాల మార్కెటు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం శ్రీ తేనిక శృంగలాలా సంప్రదాయములు ప్రసంగం శ్రీలపాటలు లంక సుబ్బమ్మ ఎన్నికల చర్చ 8.15 వార్తా సమీక్ష పి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు 8-30 తబ్లా ఓంకారప్రసాద్ 8.45 హామీబీగ్ ఆహమ్మద్ 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 గద్వయ్య నాటక రచన మునిమాణిక్యంనరసింహారావు 10 గీతాలు 10-15 ముగింపు.

డా॥ పట్టాభిగారి 72వ జన్మదినం

బందరు, నవంబరు 25: డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 72 వ జన్మదినోత్సవం నిన్న ఆంధ్రకేసరి హాలులో పెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. చిట్టాబాల కృష్ణశాస్త్రి, కె. పి. మల్లికార్జునుడు, ఎస్. మోజస్, అబ్దుల్ రజాక్ సాహెబ్ గార్లు ప్రసంగించారు. టి. విజయలక్ష్మి, లక్ష్మీకోమలి కోమరి, పద్మావతి, పి. ధనలక్ష్మిగార్ల ప్రార్థనలతో సభముగిసింది.

పెడన

పెడన హిందూపాఠశాల సంఘం వారు డా॥ పట్టాభిగారి జన్మదినోత్సవ సందర్భంలో వుపాధ్యాయినిలచేత నూలువడికే పరీక్ష జరిపించారు. నేపాల్ శ్రీరాంగారు యోగ్యతాపత్రాలు యిచ్చారు.

PAINT THAT PROTECTS

వాతావరణానికి, తరచు వాడకానికి గురి అగు ఏవస్తువుపైనా వేయిటంగాని, వార్నిషుగాని చెయ్యటంలో అన్నిటికన్నా ముఖ్యోద్దేశం దానికి రక్షణ ఇవ్వటం. అనగా అందుకు తీరు స్పార్టన్ సూపర్ పైన్ ప్రారబ్దులను కోరుకుంటే కాపుదల లేని ఆ వస్తువులకు - అవి కాయర్పైనా-లోహపుపైనా తదితరమైన పైనా-రక్షణ లేకపోతే మన్నిక పూర్తి నిష్ప్రయోజనం కల్పిస్తారు. పీడి కాంపోజిషన్ ప్రమాణం. వీటిలో చేరిన ద్రవ్యముల నాణ్యత నర్వం కలినపైన లేబరేటరీ కంట్రోలులో నిర్ధరింపబడి సాటిలేని వగులతో ఇందుకు కారణం.

THERE IS A Spartan PRODUCT FOR EVERY PAINT PROBLEM

ADDISON'S PAINTS & CHEMICALS LTD. MADRAS 11

డిస్ట్రిబ్యూటర్లు: అడిసన్ & కో. లిమిటెడ్, బెంగుళూరు • జనరల్ ఎజన్సీస్ (సెంట్రాల్) లిమిటెడ్ రాజమండ్రి • యస్. పి. భరమయ్య - పైనూరు.

రూ 1000 లు గెలువండి
మోహిని పజిల్ నం.' 32,
క్రొత్త సంవత్సరం కానుకలు !!

* ఆల్ కరెక్టునకు మొదటి బహుమతి రు 500 లు.
* ఒకతప్పు ఉన్నవారికి రెండవ బహుమతి రు 250 లు.
* రెండుతప్పులు ఉన్నవారికి మూడవ బహుమతి రు 150 లు.

ముగింపు తేదీ 15-12-51

ప్రవేశ రుసుము ఒకరూపాయకు 2 కూపనులు. విడికూపను 1 కి 8 అణాలు. ఈ ప్రకారం ఒక్కొక్కడు ఎన్ని కూపనులైనా "మోహిని"లోని కూపనులను మాత్రమే పూర్తిచేసిపంపవచ్చును. ప్రవేశరుసుమును మనియార్డరుద్వారాగాని, క్రాస్‌చేయని పోస్టల్ ఆర్డరుద్వారాగాని, "పజిల్ ఎడిటర్, మోహిని కార్యాలయం, 16 సుంకురామచెట్టివీధి మదరాసు 1" అనే విలాసానికి పంపవలెను. మిగిలిన నిబంధనలకు డిసెంబరు నెల మోహిని సంచికను చూడండి. ఈ దిన పత్రికలో ప్రచురింపబడిన ఈ కూపనును ఉపయోగించరాదు.

వావిళ్లవారు ప్రచురించిన శ్రీ మహాకాళి సుబ్బరాయనిచే వ్రాయబడిన శబ్దార్థ చంద్రిక ఆధారంగా ఈ పజిలు కూర్చబడింది.

మోహిని పజిల్ నం.32



ఆధారాలు

అడ్డము:
1. ఇంగ్లీషు సంవత్సర ప్రారంభం.
4. మగడుగల స్త్రీ.
5. రాధిక (కలగలుపు)
7

మద్రాసులో కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత నెహ్రూ వివిధ కార్యకలాపాలు



మద్రాసు మ్యూజియం శతవార్షికోత్సవ సమావేశం:— (1) శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య, బెజవాడ గోపాలరెడ్డి, సి. వి. రాజమన్నారు, భక్తవత్సలం మొదలైన ప్రముఖులంతా చాలామంది ఈసభలో పాల్గొన్నారు. (2)పండిత నెహ్రూ ప్రారంభోపన్యాసం (3)మ్యూజియంలోని ఒక నటరాజ విగ్రహాన్ని తదేకదీక్షగా తిలకిస్తున్న పండితనెహ్రూ.

రాకరాక వచ్చిన పండిత నెహ్రూ ప్రసంగం వినడానికీ, వారిదర్శనం చేసుకోవడానికీ ఐలండ్ గ్రౌండ్సులో సమావేశమైన ప్రజాసముద్రం 1 ఒకవంక శబ్దవిపుల యంత్రాలు పనిచేయకపోగా అక్కడివారు చేతులెత్తి అసంగతి ఉపన్యాసకులకు తెలియజేస్తున్నారు. 2. మహిళామండలి అంతాతలలు రిక్కించుకొని, పంతోషానందాలు వెల్లడిస్తున్నారు. చేతులు జోడించి జోతలుపెట్టేవారుకూడా ఎందరో, 3. ప్రత్యేకంగా తీర్చి అమర్చిన ఎత్తైన నివేదికమీద ప్రజలకు కాంగ్రెసు ప్రబోధం వినిపిస్తున్న కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూ.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (63)

అలెన్ కాంబెల్ జాన్సన్

మద్రాసు రాష్ట్ర రాజకీయాలు

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ,
4, ఫిబ్రవరి, 1948, బుధవారం:

ప్రచారణ విషయాలనుగూర్చి కొన్ని పలహాలు కోరిరాగా, సర్ ఆర్చిబాల్డు సైతో పిచ్చాపాటి మాట్లాడుతూ కూర్చున్నాను. సైకి పటేల్ అంటే ఎక్కువ మక్కువ అని ఈమాటల సందర్భంలో తెలిసివచ్చింది. సైనిక వ్యవహారి దృష్ట్యా ఆలోచించినట్లయితే, పటేల్‌ను మించి నాయకుడు ఇండియాలో మరొకరు లేరని ఆయన అభిప్రాయం. ఏ విషయాన్నిగూర్చి అయినా ఒక నిర్ణయం అంటూ జరగడమే తరువాయి, ఇక ఆ నిర్ణయం సఫలీకృతం అయ్యే అంతవరకు నిద్రపోయే రకం మనిషి పటేల్ అన్నదూ కాదు. ఆయనలోవున్న మరో గొప్ప లక్షణం ఏమటయ్యా అంటే, బకసనిని సాధించాలంటే, అందుకు సమర్థులు ఎవరో తెల్సుకొని వారిమీదనే ఆ భారాన్ని వుంచడం అన్నది. సంస్థానాల విషయమే తీసుకుందాం. ఆభారాన్నంతా పటేల్ వి. పి. భుజాన్నుంచి వేసాడు. అంతే, ఇక దానికి సంబంధించిన ప్రతి చిన్న విషయంలో కల్పించుకోవడం ఆయన పనికాదు. మహానాయకునికి వుండవలసి లక్షణాలలో ఇది ప్రధానమైనదని సైకి అభిప్రాయం. ఆ లక్షణం పటేల్‌లో పుష్కలంగావుంది.

ఈ సందర్భంలో మద్రాసు రాష్ట్రములో కమ్యూనిస్టుల ప్రాబల్యాన్నిగూర్చి సైకొన్నిమాటలు చెప్పాడు. కాంగ్రెసులో చీలికలు ఏర్పడి, శాంతి తత్వాలు బలిసి వున్నందువల్ల కమ్యూనిస్టులు దాన్ని ఆసరాగా తీసుకొని బలాన్ని సంపాయించుకుంటున్నారు. అదీ కాక బ్రాహ్మణ, అబ్రాహ్మణ తగాదాలు ఆరాష్ట్రంలో తీవ్రంగా వున్నాయి. ఒక కాంగ్రెసు ముఖ్యమంత్రిని, బ్రాహ్మడు వున్నా కారణంగా, తొలగించి, మరో అబ్రాహ్మణ కాంగ్రెసువాది ఆపదవిని కైవశం చేసుకుంటున్నాడు. రాష్ట్రంలో పర్గాలు లేవు. అందువల్ల పంటలు లేవు. కమ్యూనిస్టులు దీన్ని అదనుగా తీసుకొని కోతలు మానుకోవలసిందని కూలీలను హెచ్చరిస్తూ, రైతులు, కూలీల మధ్య విరోధాన్ని పెంచాలని, పాలకవర్గాన్ని చెడగొట్టాలని ప్రయత్నించేస్తున్నారు. అదీ కాక ఈ కమ్యూనిస్టులూ, యువదళం పాలు ఎక్కువగా వుంది. అవుక్రైనా ఆశియావాదం, ఒక పిడ్డని పొందాలన్న తీక్ష్ణ పిపాసతో వారు పనిచేస్తున్నారు. ఇకపోతే, తిక్కిన అన్ని దేశాల్లో కమ్యూనిస్టులాగానే వీరికి చిట్టాలయందుగాని, శాసనాలయందుగాని విశ్వాసంలేదు. వీటిని ఎట్లా భంగపరచాలా అని రుష్యదూ చూస్తూవుంటారు. ఇది మంచి లక్షణం కాదనిపైన అన్నాడు. నిజంగా వారి గనుక, చట్టబద్ధంగా కార్యకలాపాలను కొనసాగించుకుంటే, అప్పుకుండా బలపడతారన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించాడు.

జిన్నాను గూర్చి

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ,
5, ఫిబ్రవరి 1948, గురువారం: న్యూయార్కులో వున్న స్క్రాయిడర్స్ బ్యాంకింగ్ వ్యవస్థలకు నార్‌బర్గ్ బోగ్టన్ అనే ఆయన ఉపాధ్యక్షుడు ప్రపంచాన్ని ఎక్కువ చూసినవాడే గాక, ఆయన, అర్థికాదిక విషయపరిశీలనలో అందవేసినవాడు గూడా ను. ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్‌ల ఆర్థిక, రాజనీతిక పద్ధతులు ఎట్లా వున్నది పరిశీలించివోవడానికి ఇప్పుట వచ్చాడు. ఆయనతో మాట్లాడ్డానికి నాకు ఇవ్వాళ్ళ సందర్భపడింది. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం యెంతో అల్లకల్లోలానికి గురి అయినా, యీ రెండు దేశాలు, నిలువద్రొక్కుకొని, కొంతిగా అభివృద్ధిని పొందినట్లు తాను భావిస్తున్నానని ఆయన నాతో అన్నాడు. ఈ రెండు రాజ్యాలు సాధించిన విషయాలు, ఇంకా యితర సాధనాలకు వున్న అవకాశాలు, ఈ దేశాల శక్తి సంపదలు తదితరమైనవి కూడ వచ్చాయన్నాడు.

ఆయన ఇవ్వాళే కరాచీనుంచి ఇప్పటికు వచ్చాడు. అప్పట కరాచీలోవుండగా ఈయన జిన్నాను కలుసుకొని మాట్లాడాడు. కరాచీకి బయలు దేరుముందు తనకు చాలామంది జిన్నా కలిసికోను తివంగల మనిషి కాదని చెప్పారుగాని, వారు చెప్పినంతగా వెంకితనం ఈయనకు ఆయనలో కన్పించలేదు. ఇంకో విశేష మేమటంటే ఈ సందర్భంలో జిన్నా కాశ్మీర్ పరిస్థితిగూర్చి కొంత ఆందోళన చెందుతున్న చిహ్నాలుగూడా బోగ్టన్ కని పెట్టగల్గాడు. గాంధీఅంటే పూర్వం తాను పేరుపన్న ప్రముఖుని గూర్చి జిన్నా బోగ్టన్‌తో ఆయనను గూర్చి ఉదారంగా మాట్లాడాడు. గాంధీ మరణంవల్ల ముస్లింలు దీనులై హాగూరని అంగీకరించడం ఒక కొత్త విశేషం. పాకిస్తాన్‌ను అర్థికంగాను, రాజకీయంగాను పొడుగు అణుద్దామని భారతదేశంలో అధికారంలో వున్నవాళ్లంతా ప్రయత్నిస్తున్నారని నేను అంటూవుంటావన్న ప్రతీతి ఒకటి వుంది, అయితే ఇప్పుడు నేనుచెప్తున్న ఈ ప్రచారం అబద్ధమేమో అన్న అనుమానం నాకి కల్గుతున్నది అని జిన్నా బోగ్టన్‌తో అన్నాడు. పోతే ఇకవచ్చిన తిప్పలల్లా అతివాద సంఘాలతో వచ్చి పడుతున్నది. వారినిగూడా గాంధీహత్య అనంతరం భారత ప్రభుత్వం అదుపులో వుంచుతూవుండటం జిన్నాకు ఆనంద హేతువుగా పరిణమించింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

ఈ "అతివాదుల"లో ఒక "అతివాది" సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఒకడు. ఈమధ్య జరిగిన అన్ని సంఘటనలు ఆయనకు తెలుకుమించి వున్నట్లు కన్పిస్తున్నాయి. తెలుకు నొప్పికల్గించేటట్లు వుంటున్నాయి. కాంగ్రెసు ఎట్లాగూ ముసలిదై పోయింది కాబట్టి, ఏ లక్ష్యాన్ని సాధించాలనుకున్నదో, దాన్ని సాధించింది కాబట్టి, దేశంలో చట్టబద్ధంగా పని చేసే పోషలిస్టు ఉద్యమం అంటూ ఒకదాన్ని లేవదీస్తే, అదివచ్చే నాళ్లు అయిదువిండ్లలోను కొంతిగా పుంజుకోవడానికి సావకాశం వుంది. ఇక గాంధీచావువల్ల సోషలిస్టు కొంత లాభసాటిగా అనుసరించేందుకు రెండు మార్గాలంటే రెండుమార్గాలు కన్పిస్తాయి ఒకటి, కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రతిపక్షంగా పనిచేయడం, రెండు, కాంగ్రెస్‌తో సామరస్యంగా వుండి, కాలక్రమానదాన్ని కైవశం చేసుకోవడం; ఈ రెండుమార్గాలను అనుసరించడానికి వైముఖ్యాన్ని వెల్లడిస్తూ జయప్రకాశ్ ప్రతికా విలేఖరులతో సెడొకగోష్ఠిజరిపారు. దేశంలో ఐక్యతఅవసరం అని ఒకమూల అంటూ మరోమూల పటేల్ ఎట్లా విమర్శించాలో అట్లా విమర్శించారు. దీనితో నెహ్రూతోవీరికి సయోధ్యతీరుదరడం అసాధ్యమైపోయింది.

కింగ్స్లీ మార్టిన్ తానునిన్న జయప్రకాశ్‌ను కలుసుకొని చాలా దీర్ఘంగా సంభాషణలు జరిపినట్లు నాతో చెప్పాడు. అయితే యీ సమాలోచనలు అంత ఉత్సాహకరంగా లేవు. నిజానికి గాంధీమరణంవల్ల కల్గిన వేదన ఆయన్ను ఇంకా పీడలేదు. అది ఆయన్ను అప్రతిభుణ్ణిగూడా చేసివుంది. వీటన్నింటినీ గ్రహించి విచారించినా, అధికార దుముపార్జనార్థం చేసే ప్రయత్నంలో ప్రకోశ్ స్థిరచిత్తంతో వ్యవహరిస్తున్నాడని అనడానికి తావసిలు కన్పించలేదనిమార్టిన్ అన్నాడు. ప్రతిభావంతులైన సోషల్ డెమోక్రాట్లుఅందరి లోను వున్నజబ్బుఇదే. అదీ కాక జయప్రకాశ్ అనుచర ప్రజానీకాన్ని గూర్చి అంతిగా పట్టించుకుంటున్నట్లు గూడా మార్టిన్‌కు తోచలేదు. ప్రభుత్వంలో చేరడం తావసులకు శ్రేయస్కరమా, కాదా అన్నదికూడా ఆయన తేల్చుకోలేకుండా వున్నాడని మార్టిన్ భావిస్తున్నాడు.

సిలోను స్వాతంత్ర్య దినోత్సవం

గవర్నమెంటుభవనం, న్యూఢిల్లీ, 14
ఫిబ్రవరి, 1948, శనివారం: మహాత్మా గాంధీ దారుణంగా హత్యచేయబడటంవల్ల కల్గిన దుఃఖం సరిగ్గా ఇంకా ఒత్తడిల్లకముందే, మరో స్వాతంత్ర్య దినోత్సవం అంటూ రావడం, అందులో మేము పాల్గొనడం జరిగింది. కొత్తగా అధినివేశ ప్రతిపత్తిని పొందినదానికి గుర్తుగా ఈ ఉత్సవాన్ని చేసుకోగల గౌరవం ఈవారి సిలోనుకు దక్కింది. ఆసియాలో అన్నిరాజ్యాల్లో జాతీయవాదం తలఎత్తిందంటే, అభివృద్ధి చెందిందంటే గల్లంతులు, గలభాలు, అల్లరులు, కల్లోలాలు అంటూ లేకుండా ఇది అంతా జరిగిపోయిన దేశం ఒక్కటిగూడా కన్పించదు. అందుకు ఆ భాస ఈ సింహళదేశం ఒక్కటే. ఆ దేశం ప్రజలు హాయిగా బతికి అదృష్టవంతులం అవుదామన్న భావంకలవాళ్లు. వారికి వచ్చిన స్వాతంత్ర్యంగూడా అట్లాగే వచ్చింది. అది ఎందుకు అంతా సునాయాసంగా వచ్చిందంటే, దారిద్ర్య దోషితమైనా జీవితం సునాయాసమైంది. కాబట్టి వచ్చింది. న్యూఢిల్లీలోవున్న డిసిల్వా సుపర్ణచ్ఛాయలు వలే గ్రక్కే సింహం వున్న లాంఛనంగావున్న కేతనాన్ని ఎగురవేసారు. అది కొంత దూరం పోయి టెక్కెనికి నడుంగా ఆగిపోయింది. ఈ ఉత్సవానికి వచ్చిన విదేశ రాయబారులు తామై అది టెక్కెం కిళ్ళరాని కి పోయేటట్లు చూడ్డానని చేయిచేసుకోడానికి ప్రయత్నించక పోయివున్నట్లయితే, అది అట్లా అర్థధ్వజంగానే వుండిపోయేది. కాని, రాయబారుల ఈ ఆర్భాటం చూచి, డిసిల్వా మరో ప్రయత్నంచేసి, కృతకృత్యుడైనారు.

ఈ ఉత్సవసందర్భంగా నెహ్రూ, మౌంట్‌బాటన్ ఇద్దరూ మాట్లాడారు. నెహ్రూ తన మామూలు ధోరణిలో, ఒకతంత్రికొడుకు ఇస్తున్న సలహాలుగా ప్రసంగం సాగించారు. సిలోను హిందూదేశ భూమిలో లంక అని అంటారు. నెహ్రూగూడా ఈ ఉపన్యాసంలో సిలోనును లంక అనే అన్నారు. ఇండియాకు లంకకు అనాదిగావున్న మతిసంబంధం, చారిత్రికసంబంధం, సాంస్కృతికమైన అనుబంధంవీటినిగూర్చి ఆయనమాట్లాడారు. పతాకారోహణం, ఉపన్యాససంస్థారం పూర్తియైన తర్వాత తేనీటివిందు లంక తేయాకువిందు జరిగింది. ఈ మధ్యాహ్నం నెహ్రూకు గాంధీ భవనంవల కల్గిన విచారం కొంతిగా తగ్గినట్లు కన్పించింది. అందువల్ల పొందిన కొరతిభావం ఓపరిల్ల వదూదనలు కన్పించాయి. దేశంఅంతా దుఃఖంలో మునగగా, ఆ భారం అంతా ఆయన మీదుగా పోతున్నట్లుగా పుంజేది. ఇప్పుడు ఆ భారం అంతా కొంతివరకు తొలగినట్లు అనిపించింది. ఆయన మేము కూర్చున్న చోటకు వచ్చాడు. టీ చాలా బాగుంది. దాని విగాద ఆమాట ఈమాట వచ్చింది. ఆయన ఇప్పుడు ఈ విందులో ఇచ్చిన తేనీటి ప్రాశస్త్యాన్ని గురించి మెచ్చికోళ్లకు దిగాగు. తేనీటిని తీయూరు చేయడంలో ఎవరి ప్రశస్తి ఎట్లాటో వివరించారు. మైనావారికి 'చా' కల్పడం తెలిసినట్లు మరొకరికి తెలియదు. వాళ్లు తామర పువ్వుల రేకులవిగాద సూర్యోదయ వేళ తళతళల్లో పోయే హిమబిందువులను విచిత్రంగా 'చా'లో కలిపి, దానికి మంచిగుచి వచ్చేటట్లు చేస్తారు. ఈ విధంగా ఆయన అతి ఉల్లాసంగా మాటలాడారు.

టి సంగతి వచ్చింది కాబట్టి, ఓలేగ్ ఆరెస్టాల్ ఈ సాయంత్రం దీన్నిగూర్చిఅన్న మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. ఆరెస్టాల్ డిల్లీలో లా ఏ వార్తా సంస్థ తరఫున విలేఖరిగా పనిచేస్తున్నాడు. త్వరలోనే రష్యాకు తిరిగిపోతాడని అనుకుంటున్నారు. కొంతకాలంవరకూ ఈయన ఢిల్లీలోని విదేశ పత్రికా విలేఖరుల సంఘానికి అగౌరవ కార్యదర్శిగానూడా పనిచేశాడు. ఢిల్లీలో అల్లర్లు జరిగినంతకాలం ఆయన ఢిల్లీలోనే, భార్యా పిల్లలతో విరిరం లోకల్లా దరిద్రకొట్టు ప్రాంతం అని పేరుపడ్డ ఒక పేటలో వుంటూవుండేవాడు. ఒకవారి ఆయనను మేము భోజనానికి పిలిచాం. ఆ సందర్భంలో అధికార ప్రపాదన వ్యవహారంగూర్చి నుండెనిప్పి మాట్లాడాడు. భారతదేశంలో బ్రిటిషువారి ప్రాబల్యం బాగా పాడుకుపోయిందని చూపడానికి యీ 'టీ'ని కలపే పద్ధతిని ఆయన ఉదాహరణ చూపించారు. అందులో కొంత విభ్రాంతిగూడా పాలుపంచుకుంది. ముఖ్యంగా తాను త్రాగే 'టీ'ని ఎట్లాదో చెప్పవలసిందని, ఎట్లా కలుపుకుంటారో ఎట్లా తింటారో అని భారతీయులు తిన్న అడుగుతూ వచ్చారు. "మీరు 'టీ' ఎట్లా త్రాగుతారు?" అని వారి ప్రశ్న, ఆపరంగానే తాను తాగుతానని అందుకు ఆయన ప్రస్తుతిస్తాం ఇచ్చేవాడు. "చా! అదిమిటికి బ్రిటిషువాళ్లు పాలు పంచదారా, టీలో కలుపుకుతాయుతారు. అట్లా తాగాలి" అని ఆ భారతీయులు అనేవాళ్లు. ఈ విధంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతికూడా పలుకుబడిగల భారతీయుల్లో బ్రిటిషు వారి జీవితి విధానపుఖరి ముక్తం అవుతూ నేవుంది. అయితే అది అట్లా జరుగుతున్నదని వారికి తెలియదు. అని ఆయన ఈ భోజనాలముందు. మాటల్లో అన్నాడు. అంటే బ్రిటిషు సామ్రాజ్యతత్వంయొక్క విజయం భారతదేశం అంతి నిష్కృష్టమైందిగా వుంది. అని ఆయన తాత్పర్యం. బ్రిటిషువాళ్లు ఇండియాలో అధికార సన్యాసం చేసినా, వారి ఆలోచనా పద్ధతులు, ప్రవర్తన విధానం, అట్లా అజరసంగా సాగిపోతున్నాయంటే, అది విజయం కాక ఏమౌతుంది అని ఆయన అర్థం చెప్పాడు.

జయప్రకాశ్‌తోపాటు, నెహ్రూ, పటేల్లిమధ్య ఏదో వైరుధ్యం పెరుగుతున్నదని ప్రచారం చేస్తున్న వాళ్లందరి నోళ్ళకు నేడు తాళం వేస్తున్నట్లు నెహ్రూ రేడియోలో ప్రసంగించారు. పటేల్‌కు తనకు మధ్య ఏవో అభిప్రాయ భేదాలు వున్నట్లు దేశంలో గుసగుసలుగా వినుపడుతున్న ప్రచారం తనకు ఎంతో వ్యథను కల్గిస్తున్నదని ఆయన అన్నాడు. అయితే, తత్వతః, సిద్ధాంతతః, మూలోమూలకు కొన్నిభేదాలు వున్నమాట నిజమే. అయినా, అని యిప్పుడు కొత్తవేమీకావు. కాని యీ ఒక్క విషయాన్ని ఇండియాలోని వారన్నా తెలుసుకోవడం ముఖ్యం. జాతివిధానాలకు సంబంధించినంత వరకు మా మధ్య ఎట్టిభేదమున్నా లేదు. మరి లేకపోవడం ఎంత ఇది అయినదంటే, తిక్కిన అభిప్రాయభేదాలను లెక్కలోనికి రానీయనంతటిది. అదీకాక ఇప్పటికి 20, 30 సంవత్సరాలు గా మేమిద్దరం అనేక ముఖ్యవిషయాలలో కలిసి పనిచేసూవున్నాం. ఇక ఇప్పుడు దేశం కష్టాల్లోవున్నప్పుడు మాకు చిల్లరఆలోచనలు పుడతాయని ఎట్లా అనుకుంటున్నారో నాకు అర్థం కాకుండావుంది. దేశం ఎట్లాబాగుపడుతుందో, ఆలోచించడం, అందుకుపని చేయడంతప్ప ఇంకోవిషయం మాకు పట్టదు." అన్నాడు.

ఇది దేశంలో ప్రబలుతున్న అన్ని రకాలైన ఈహాగానాలకు గొప్పటి పిట్టయి పరిణమించింది. మరి వీరుయిద్దరు కలిసి, రెండుకత్తులు ఒకపరలో ఇమిడినట్లు పనిచేయగలరా అని అనుమానించిన వారు కొట్టిన కిట్టికలన్నీ పరాస్తం చేయబడ్డాయి. ఇప్పుడు యీ ఇద్దరి సహస్యాభిమానే, ప్రభుత్వం యొక్క భవిష్యత్తింతా ఆధారపడి వుంది.

ఆంధ్ర రాష్ట్రం

సంజీవరెడ్డిగారి అభిప్రాయం

మద్రాసు, నవంబరు 28: "ఆంధ్ర రాష్ట్ర విద్యాజ్ఞాన్ని గూర్చి ఆచార్య వినోబా భావే, పండిత నెహ్రూ గారలు చర్చిస్తున్నారు. ఈవిషయాన్ని గూర్చి చర్చించడం అవసరం" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ఎన్నికలలోపల రాష్ట్ర విద్యాజ్ఞాన్ని గూర్చి చర్చకేమీ తీసుకోలేదు కనుక ఇకపోవచ్చునని, ఇకో బాణీతో చర్చలు సాగుతాయని అనుకోవడం తప్పు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు పండితజవహర్‌లాల్ నెహ్రూతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి తిమ్మి కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ నాడార్, ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా మంత్రిమాధవమీనన్ గారలు రాత్రి 10 గంటల నుంచి ఒక గంటసేపు సంప్రదింపు జరిపారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కనీసం మూడు రోజులు ఆంధ్రదేశంలో సంచారం అవసరమని చెప్పారు. పండితనెహ్రూ డిసెంబరు 16వ తేదీ వరకు కార్యక్రమం నిశ్చయమై ఉన్నదనీ, తర్వాతనే వివరాలు చర్చింపవలసునని తెలిపారని తెలుస్తోంది. ఇప్పటి అంచనా ప్రకారం రెండురోజులు ఆంధ్రదేశంలో సంచారం చెయ్యడం కూడా కష్టమని అనుకొంటున్నారు.

హఠాత్తుగా విచారణ ఆపుదల

హైదరాబాదు, నవంబరు 28:— తన కేసును కేవల కోర్టుకు మార్చమంటూ కౌంటర్ పిటిషన్ పెట్టుకొన్న అర్జీని విచారణచేస్తూ చెబ్తూనే సెషన్సు కోర్టు జడ్జీ ఇంకా రెండు రోజులు వాదనలు వాదించి తీరవలసి వస్తుందని ఏడిగ్రీ యిచ్చారనా నిర్ణయించారు. రాజకీయ సమస్యలపై చర్చించే అధికారం కూడా గౌరవ న్యాయస్థానానికి వున్నదని పురాతనాదేశాలు సంయుక్తంగా ఒక తీర్మానం ప్రకటించినవి. ఈ తీర్మానం సందర్భంలో అధ్యక్షులు పైవిధంగా తన నిర్ణయం ప్రకటించారు.

హోచోజాతి నాయకుల ప్రయాణానుమతులు

విండ్‌హోక్ (దక్షిణాఫ్రికా), నవంబరు 27: సమితి కార్యక్రమ నిర్వహణకు తమవాదన వినవలసిన నిమిత్తం పారిస్‌కు ఆహ్వానింపబడిన హెచోజాతి నాయకులు పారిస్ ప్రయాణానికి అనుమతి ఇవ్వమని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పారిస్ ప్రయాణానికి అనుమతి ఇవ్వబడేదీ, లేదో తెలుసుకొనడానికి వారు ఒక వెలాలు నిరీక్షించి తుండవలసి వస్తుందని దక్షిణాఫ్రికా ప్రభుత్వం వారికి ఈవార్త తెలియ పరిచినది. వారి అభ్యర్థనకు ఒక పక్షం దినాలలోనే సమాధానం ఇవ్వబడుతుందనీ, అయితే అనుమతి ఇచ్చే విషయంపై ప్రభుత్వ నిర్ణయం తెలుసుకొనడానికి ఒక వెలవరకు వేచి ఉండాలని ప్రభుత్వం సూచించినది.

హెచోలో జాతి నాయకులు ఈ రోజున దక్షిణాఫ్రికా ప్రభుత్వాధికారులతో సంభాషణలు జరిపారు. వారి ప్రతినిధిగా మరియు పోరాటం సాగిస్తున్న పీపుల్స్ పార్టీ వారి రిజర్వు ప్రయాణానికి టిక్కెట్లు కొని పెట్టడం జరుగుతుంది.

సమితిలో ఇటలీకి సభ్యత్వం

ధర్మకర్తృత్వ సంఘంలో ఫ్రాన్సు తీర్మాన ప్రతిపాదన

పారిస్, నవంబరు 27: ఐక్యరాజ్య సమితిలో ఇటలీకి వెంటనే సభ్యత్వం ఇవ్వాలని జనరల్ అసెంబ్లీకి సూచించవలసినదని కోరుతూ ఫ్రాన్సు ఈరోజున సమితి ధర్మకర్తృత్వ సంఘంలో ఒక తీర్మానం ప్రవేశపెట్టినది. ఈ తీర్మానాన్ని గ్వాటిమాలా, కొలంబియా, పెరూ, ఎల్‌సాల్వడార్, గ్రీసు, అమెరికా, బ్రిటన్‌లు బలపరిచినవి.

"ధర్మకర్తృత్వ సంఘంలో ఓటు చేయడానికి ఇటలీకి అధికారం లేదు. ఇది సోమాలీలాండు విషయంలో ఇటలీకున్న బాధ్యతల పథకం నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్నదని అమెరికా ప్రతినిధి చెప్పారు. ఎట్టి నిర్బంధాలు లేకుండా ఇటలీకి సంపూర్ణ సభ్యత్వం ఇచ్చే ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, సోవియెట్ ప్రతినిధి జాకోబిక్ ఇలా చెప్పారు: "తూర్పు యూరపు రాజ్యాల ప్రవేశాన్ని పశ్చిమ రాజ్యాలు ప్రతిఘటించకపోతే ఇటలీకి సభ్యత్వం ఇవ్వడానికి రష్యా అభ్యంతరాలు కల్పించదు."

స్వపరిపాలనాధికారంలేని ప్రాంతాల రాజకీయ సమస్యలు

పారిస్, నవంబరు 26: స్వపరిపాలనాధికారంలేని దేశాలకు సంబంధించిన రాజకీయ సమస్యలపై చర్చల విషయంలో ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘ సభ్యదేశాలకు ఈరోజున సమాధానం కుదరినది. ఈ విషయమై నిర్దిష్ట తీర్మానం కారణంగా ఫ్రాన్సు, దక్షిణాఫ్రికాలు కొలదిరోజుల క్రింపట ధర్మకర్తృత్వ సంఘాన్ని బహిష్కరించినవి.

స్వపరిపాలనాధికారంలేని దేశాలకు సంబంధించిన అర్థిక రాజకీయ సమస్యలు విడదీయలేని సందర్భాలలో రాజకీయ విషయాలు ప్రస్తావన వెల్లుతుందని ధర్మకర్తృత్వ సంఘాధ్యక్షుడు హెన్రి లియోనార్డ్ నిర్ణయించారు. రాజకీయ సమస్యలపై చర్చించే అధికారం కూడా ధర్మకర్తృత్వ సంఘానికి వున్నదని పురాతనాదేశాలు, ఇరాక్, దక్షిణాఫ్రికా దేశాలు సంయుక్తంగా ఒక తీర్మానం ప్రవేశపెట్టినవి. ఈ తీర్మానం సందర్భంలో అధ్యక్షుడు పైవిధంగా తన నిర్ణయం ప్రకటించారు.

రాష్ట్ర అధ్యక్షులతో శ్రీ నెహ్రూ సమాలోచన

మద్రాసు, నవంబరు 28: చెన్నపట్టణంలో ఎన్నికల సందర్భాన కాంగ్రెసువారు జరుపవలసిన కార్యక్రమాన్ని గూర్చి అ. భా. కాంగ్రెసు మహాసభ అధ్యక్షులు పండితి జవహర్‌లాల్ నెహ్రూతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి తిమ్మి కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ నాడార్, ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా మంత్రిమాధవమీనన్ గారలు రాత్రి 10 గంటల నుంచి ఒక గంటసేపు సంప్రదింపు జరిపారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కనీసం మూడు రోజులు ఆంధ్రదేశంలో సంచారం అవసరమని చెప్పారు. పండితనెహ్రూ డిసెంబరు 16వ తేదీ వరకు కార్యక్రమం నిశ్చయమై ఉన్నదనీ, తర్వాతనే వివరాలు చర్చింపవలసునని తెలిపారని తెలుస్తోంది. ఇప్పటి అంచనా ప్రకారం రెండురోజులు ఆంధ్రదేశంలో సంచారం చెయ్యడం కూడా కష్టమని అనుకొంటున్నారు.

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, నవంబరు 28: నేడు మధ్యాహ్నం 2గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్లు నేరలు: వెండి (100 తు) రు 185-8-0, బంగారం (తు 1 కి) రు 105-13-0, నాణెపు 19 రు 75-10-0.

హైదరాబాదు (ఎస్సెస్సీ గంజ్)

(పత్రికయొక్క గుర్తు ఐ వ్యాయ్యగారి వెంకటేశం)

హైదరాబాదు, నవంబరు 28: బంగారం తులం 1 కి 126-1-0 వెండి 100 తు 217-0-0 పట్టా బంగారు పట్టు 80-50-0-0 కెనడు 53-55-0-0 సంబరు 51-58-0-0 మిసు ముడు 60-0-0-63-0 లండను 37-37-8 లండను 40-42 కలకత్తా కెనడ 76-71 కలకత్తా పట్టు 72-13-0-0 కెనడపట్టు 74-75 యుకపట్టు 0-91 కెనడకపట్టు 84-88 ఆదనాలు 89-8-0 పంబరు 90-57 బిడ్డి 95-130 కడుపు 0-0-0-61 పసియాడ 16 కి పుట్టు 22-26 ఆవాలు 14-0-0 14-8-0 ఆవను 60-65-0-0.

Edited, Printed & Published by S. Samana Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, Madras.